గృహలక్ష్మి

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యములను సంపాదించుట
కేర్పడిన సచిత్ర మాస పత్రిక

సంపాదకుఁడు

డాక్టరు. కే. యన్. కేసరి

సంపుటము ౨౧]   నవంబరు 1952   [సంచిక ౧౧

నవంబరు 14వ తేదినుండి విశాలాంధ్రలో

విజ్ఞాన వినోదాలను
ఉత్తమ స్థాయిలో అందించు

శ్రీ రాజరాజేశ్వరి ఫిలింకంపెనీ వారి

పెదరైతు

అంజలీదేవి..కన్నాంబ
లింగమూర్తి..రేలంగి..శ్రీరామమూర్తి

ప్రొడ్యూసర్...
కె.బి.నాగభూషణం

అసోసియేట్
ఇందూరి





చమ్రియా రిలీజ్...

విషయసూచిక



చేనేత పరిశ్రమకు రక్షణ ? 561

స్త్రీలు ఉద్యోగాలు : కనకదుర్గా రామచంద్రన్ గారు 564

హృదయవేదన : వడ్డి కృష్ణవేణిగారు 566

నైజగుణం : ఉపమళ్ళ కామేశ్వరరావుగారు 569

చెమిటినాటకం : అవ్వారి వేంకటేశ్వరశర్మగారు 574

అభ్యుదయము : కొమ్మూరి ఉషారాణిగారు 578

ఆహుతి : సూర్యదేవర అన్నపూర్ణాదేవిగారు 582

మెరక భూముల్లో వరిపంట : ఇ. పెట్రోవ్ గారు 585

యశోధర : అల్లూరి సుబ్బరత్నమ్మగారు 588

హిందీ మనరాష్ట్రభాష : ఆర్. కుసుమకుమారి గారు 591

పాకకళ : అల్లూరి సోదరిగారు 592

శ్రీధర : చల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారు 593

బాలాంబ : వేదము వేంకటకృష్ణశర్మగారు 597

"వింత ప్రకృతి" : ఎ. నాగమాంబగారు 600

సినిమా న్యూస్ 603

పరివర్తన : అలివేలుమంగ తాయారుగారు 604

లోకవార్తలు 607

స్వీకారము 610

సంపాదకీయములు 614

పంచాంగము 616

—(౦)—



గౌరీ తపశ్చర్య



జయజయ గృహలక్ష్మి సఖి ! జయజయ లలితాంధ్ర ! మధుర సారస్వతమా !
జయజయ లలనా రత్నమ ! జయజయ విద్యాప్రబోధ ! జయకల్యాణీ !

చేనేత పరిశ్రమకు రక్షణ?

చేనేత రక్షణకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండును సమకట్టినవి.

రంగు చీరెలను, అంచుధోవతులను చేనేతకు ప్రత్యేకించాలని రాష్ట్ర ప్రభుత్వం మద్రాసు శాసన సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కేంద్రప్రభుత్వము మిల్లుగుడ్డలపై సుంకము విధించి అందువల్లవచ్చే షుమారు 6½ కోట్ల రూపాయలను చేనేత పరిశ్రమ రక్షణార్థం వినియోగించనున్నదట.

పైరెండు విధానాలు చేనేత రక్షణకు ఉద్దేశించబడినవైనను కేంద్రప్రభుత్వ విధానం పరిశ్రమాభివృద్ధికి సహకరిస్తుంది; రాష్ట్రప్రభుత్వ విధానం పరిశ్రమకు రక్షణను సమకూరుస్తుంది.

అయితే యీనాడు చేనేత పరిశ్రమకు ప్రధానంగా కావలసింది రక్షణయా లేక అభివృద్ధియా అను విషయము చర్చనీయాంశము.

ఈనాడు కుటీరపరిశ్రమలలో ప్రధానమయిన చేనేత పరిశ్రమ పతనావస్థలో నున్నది. పారిశ్రామికులు పనిపాటలులేక కూటికి గుడ్డకు కరువై అలమటిస్తున్నారు.

గడచిన యుద్ధానికిముందు చేనేత పరిశ్రమకు కావలసినంతనూలు సరఫరాఅయే రోజులలో నేత వస్త్రాలు పుష్కలంగా మిల్లుబట్టలకంటె చౌకగా దొరికేవి. పారిశ్రామికులకు చేతినిండా పనియుండటంవలన ఆర్థికంగాకూడ కష్టము ఎక్కువగా నుండేదికాదు.

యుద్ధానంతరము నూలు సప్లయికి అవకాశములు అధికమయినా పరిశ్రమకు నూలుకొరత ఏర్పడింది. దానివలన అధిక సంఖ్యాకులగు చేనేత పారిశ్రామికులకు వృత్తిలోపం ఏర్పడింది. దాని మూలంగా వారి ఆర్థిక దుస్థితి వికృతరూపం దాల్చింది. ఉదరపోషణార్థం పొట్టచేతబట్టుకొని యూరూరుతిరిగి అలమటించవలసినదిగా ఏర్పడింది.

చేనేత పారిశ్రామికుల జీవితము ఒక ప్రత్యేకతరహాకు చెందింది. వ్యవసాయము చేసుకొని జీవించడానికి పొలము, బొట్రాయుండదు. కూలినాలిచేసి జీవించడానికి విశేషమయిన కాయకష్టమున కలవాటుపడినవారుకారు. వర్తక వ్యాపారాలు చేసికోడానికా ఆర్థికస్తోమతు కలవారుకారు. అందువలన తమ వృత్తిని వదలుకొని మరొకవృత్తి నవలంభించడం చేనేత పారిశ్రామికుల కంత సులభంకాదు. అయినా ప్రాణాలు నిలుపుకోదలచి వారుపడుతున్న యాతనలు సహించరానివనే చెప్పాలి.

యుద్ధానికి ముందుకంటె యీనాడు నూలు ఉత్పత్తి అధికమయింది. యుద్ధానికిముందు మన అవసరాలుపోను యితర దేశాలకు సయితము చేనేత వస్త్రాలు ఎగుమతి చేయబడుతుండేవి. మరి యీనాడు నూలు ఉత్పత్తి అధికమయికూడ చేనేత పరిశ్రమకు చాలినంతనూలు సరఫరా కాకపోవడానికి కారణములు గమనించవలసినవి.

ప్రధానమయినది మిల్లుపోటీ. చేనేత పరిశ్రమకు కావలసిననూలు సప్లయికి బదులు మిల్లులు వివిధరకాల వస్త్రాలను తయారుచేసి మార్కెట్లలో నింపుతున్నవి. చాలీచాలని నూలు సరఫరాతో తాము తయారుచేసిన గుడ్డను గిట్టుబాటు ధరకు చేనేత పారిశ్రామికులు మార్కెటులో అమ్ముకోడానికి అవకాశం కనుపించడంలేదు. అంటే చేనేత గుడ్డకంటె మిల్లుగుడ్డధర తక్కువైనప్పుడు ప్రజలదృష్టి దానివైపుకే మరలడం

సహజమయింది. కాబట్టి మిల్లుపోటీనుండి చేనేత పరిశ్రమకు రక్షణ కావాలి. ఇట్టి రక్షణను మద్రాసు ప్రభుత్వము రంగుచీరెలు, అంచుధోవతులను చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలని మద్రాసు శాసన సభలో ప్రవేశపెట్టిన తీర్మానము యివ్వగలదు.

అయితే చేనేత పారిశ్రామిక సమస్య ఆలిండియాకు సంబంధించినది. కాబట్టి కేంద్ర ప్రభుత్వము చేనేత పరిశ్రమకు రక్షణను దేశము మొత్తముమీద అమలుపరచాలి.

దేశం మొత్తానికి కావలసిన రంగు చీరలు, అంచుధోవతులు యుద్ధానికిముందు చేనేత పారిశ్రామికులు ఉత్పత్తి చేస్తుండేవారు. వానితోబాటు కొన్నిరకాల వస్త్రాలు యితర దేశాలకు ఎగుమతికికూడ తయారగుచుండేవి. కాబట్టి చేనేత పరిశ్రమ ప్రజల అవసరాలమేరకు రంగుచీరలు, అంచుధోవతులను తయారుచేయగలదాలేదా అనే సందేహానికి అవకాశంలేదు.

పరిశ్రమకు చాలినంత నూలు సరఫరా అయిననాడు, ఇండియాలో ఉత్పత్తి అయిన ప్రత్తినుండి తయారైన నూలును తక్కువ వెలకు చేనేత పారిశ్రామికులకు సరఫరాచేసినాడు నేతబట్టలు యిప్పటికంటె సరసమైన ధరకు లభించడానికి అవకాశము లున్నవి.

నాణ్యం ప్రస్తాపనవస్తే రంగుచీరలు, ధోవతులు చేనేత తయారీయే మేలైనది. ప్రజలు సయితం చేనేత వస్త్రాలకే ప్రాకులాడుతుంటారు.

దీనితోబాటు చేనేత వస్త్రాల ఎగుమతి విదేశాలకు అవకాశముంటే చేనేత పారిశ్రామికుల ఆర్థిక పురోభివృద్ధికి కొరతయుండదు.

మిల్లు పరిశ్రమపై వ్యామోహంగల ప్రజలతోబాటు రాజకీయ పక్షాలు కొన్ని యుండవచ్చును. కాని జాతీయ పురోభివృద్ధి నుద్దేశించు ప్రతిభారతీయుడు కుటీరపరిశ్రమల యభివృద్ధికి వాని రక్షణకు పాటుపడాలి.

మిల్లు గుడ్డలపై సుంకము విధించి దానివల్లవచ్చే ధనాన్ని చేనేత పరిశ్రమకు వినియోగించినంత మాత్రాన రక్షణ కాజాలదు. యంత్రపు పోటీనుండి కుటీర పరిశ్రమలను రక్షించిననాడే నిజమైన 'రక్షణ' కాగలదు.

———o———

స్త్రీలు ఉద్యోగాలు

శ్రీమతి కనకదుర్గా రామచంద్రన్ యం. ఎ. యం. ఇడి.

స్త్రీలు ఉద్యోగాలు చేయుచుండటానికి అనేక కారణములు కలవు. అందులో ముఖ్యంగా

(1) జీవనోపాధి కొరకు
(2) పై ఖర్చులను సంపాదించుకొనుటకు
(3 హాబీగా ఉబుసుపోకకు
(4)యుద్ధసమయములందు దేశరక్షణ కలాపాలకు సహకరించుటకు.
(5) తల్లిదండ్రులను పోషించుటకు
(6) భర్తనిరంకుశత్వమును భరించలేక స్వతంత్ర జీవనము కోరి.
(7) కుటుంబ జీవితముపై విసుగు కలిగి.

"ఉద్యోగం పురుషలక్షణం" అన్నారుగాని ఉద్యోగం స్త్రీలక్షణం అనలేదు. అయినప్పటికి ఈప్రపంచములో మానవ సంతోషార్థము స్త్రీ పురుషులిరువురు, వారి వారి తెలివితేటలు, సహజ స్వభావములను బట్టి పనులను నిర్మించుకొనవలెను. ఆవును ఎద్దుగా మార్చుటగాని, ఎద్దును ఆవుగా మార్చుటగాని దుర్లభము. మానవసంఘ నిర్మాణమంతయు (Division of labour') పరిశ్రమ విభజన మీదనే ఆధారపడి యున్నది.

స్త్రీ ముఖ్యముగా, స్వభావసిద్ధముగా గృహమును పరిపాలించుటయందు అభిలాష కలిగియున్నదైనప్పటికిని, ఆమె కూపస్థమండూకము బోలియుండరాదు. సంఘపురోవృద్ధి కొరకై జరుగు ప్రతి కార్యకలాపమునందు ఉత్సాహమును, ప్రావీణ్యతను చక్కగా చూపించవచ్చును. స్త్రీ, పురుషుల బాంధవ్యము సమస్త సంఘ సంతోషానికి చాలా ఆవశ్యకమైనదన్న విషయం మనం అందరము ఎరిగినదే. సాధారణంగా స్త్రీల గురించి వ్యవహరించునపుడు, రెండు దురభిప్రాయములు కనబడుచున్నవి. ఒకటి. స్త్రీ పురుషులసమస్యలు భిన్నములనియు, స్త్రీలు శాశ్వతంగా వేరే తెగకు చెందినట్లుగా భావించి, వారు మానవజాతికి చెందిన పురుషులతో నివసించు సమాన వ్యక్తులనే విషయం మరచిపోవుటయే. రెండవ దురభిప్రాయ మేదనగా, పురుషుడు స్త్రీకన్న గొప్పవాడనీ, స్త్రీ, పురుషునిపై పూర్తిగా ఆధారపడి, తన సొంత తెలివితేటలు లేని నిరాధార "అబల" అనెడి ఉద్దేశము. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీని పురుషుని ప్రతి బింబముగా మార్చివేయుటం అన్నమాట.

కాని సంఘశ్రేయస్సు, సంపూర్ణత, స్త్రీ, పురుషుల పరస్పర సహాయమునందే ఇమిడియున్నది. వీరిద్దరకు కావలసినది, పోరాటం కాదు, సహకారం. సహకార నిర్మాణమునకు ఇరువురకు సమాన హక్కులుగలవు. పురుషుడు తనసహజ స్వభావమును బట్టి, సృష్టించుట జయించి, రక్షించుటయందు ఎక్కువ బాధ్యత గలిగియున్నాడు. స్త్రీ అతడు నిర్మించిన దానిని పోషించి, దానికొక నూతన శోభను, సౌందర్యమును కలుగజేయుట యందు ఆసక్తిగల వ్యక్తిగా పరిగణింపబడుచున్నది. పురుషుడెప్పుడు సాహసపరుడు. స్త్రీ అటువంటి వానికి శాంతి సదనమునునిర్మించాలి. ఈ ఉత్కృష్టమైన "శాంతియే" ఆమెయొక్క ప్రత్యేకమహిమ. కష్టభూయిష్టమైన ఈబాహ్య ప్రపంచమునుండి విశ్రాంతి నిచ్చి, ఎచ్చట ప్రేమ ప్రసాదింపబడునో అదియే నిజమైన గృహం అనిపించుకుంటుంది. ఇటువంటి పవిత్రప్రేమను నిర్మల శాంతిని ప్రజ్వరిల్ల జేయుటకు నారీమణులు ఎటువంటి విద్యావంతులై యుండాలో మీరే యూహించుకోవచ్చు.

అయితే ఒక చిన్న ప్రశ్న. మన గృహంలోను ఏదో ఒక కొరత, ఏదో ఒక చింత, అసంతోషం యుండటానికి కారణం ఏమిటంటారు? ఆర్థిక దుస్థితి మాత్రమే కాదు. గృహాలు శాంతి సదనాలకు బదులు మహారణ్యాలగుటయే ముఖ్యకారణం మానవులకు గల కృత్రిమ దృక్పథాలే.

స్త్రీలు ఉద్యోగాలు

స్త్రీలను ఉద్యోగాదులందు ఏర్పరచుటకు కొన్ని కారణాలు గలవు. (1) వారికి తక్కువ వేతనములు (2) వారు పురుషులకన్న ఓరిమితో కార్యభారమును కొనసాగించగలరు. నార్వే, స్వీడన్, డెన్మార్కు, నెదర్లాండ్సునందు స్త్రీలకు సైతం సామాన్య వేతనముల నొసంగుచున్నారు.

ధనార్జన, అధికారవాంఛ, స్వాతంత్ర్య పిపాస, జీవితాభిలాష, ప్రేమ కాంక్ష వలననే, స్త్రీలు సైతం ఉద్యోగాభిలాషు లగుచున్నారు. ఆధునిక ప్రపంచము, స్త్రీలకు సంఘసేవ అనేకములైన అవకాశములను కలుగజేయుచున్నది. ఏ దేశమందు గాని, ఏ కాలమందుగాని, తమ స్త్రీలను ఉన్నతస్థితికి తీసుకొని రాకుండా తాము బాగుపడిన పురుషులు అపరూపమై యున్నారు. తాము బాగుపడ దలచిన పక్షమున, వారి సహచరులైన స్త్రీలకు కూడా నవకాశములను కల్పించి సంఘ క్షేమమును పెంపొందింపజేయాలి. స్త్రీలబాగే పురుషులబాగు, స్త్రీలక్షేమమే పురుషుల క్షేమం. గృహమందు స్త్రీల సహాయాన్ని పొందలేని పురుషుడు, కులాచార, మతాచార, జాతీయ, అంతర్జాతీయ సమస్యలను, పరిష్కరించి సదాచారాల్ని నెలకొల్పటానికి పురుష ప్రపంచానికి ఏమాత్రం సాధ్యం కాదు. కావున, స్త్రీ పురుషులిద్దరికిని సంసార శకటమును చక్కగా సాగించెడి బాధ్యత ఎంతయున్నదో, దేశమునందు ఏ మహోపకారములను చేయవలయునన్నను, వారిరువుర ఐక్య ప్రయత్నము, ఆసక్తి కావలసియున్నది. ఏ చక్రము విరిగినను బండిసాగజాలదు. స్త్రీల సహాయమున్నపుడే, పురుషులకు విజయము గలిగి, లోకమునకు సంతుష్టికరమైన శ్రేయస్సు కలుగుతుంది. స్త్రీలు సైతం వారు గృహములందే మునిగి పోకుండా, వారిస్వసుఖమందే సంతృప్తిపడక, దేశక్షేమానికై విశాలసమస్యలందు పాల్గొని వారి పౌరహక్కులను సద్వినియోగ పరచుట ధర్మయుక్తమై యున్నది. యువతీ బృందము, వారిస్వాభావిక సౌజన్య ప్రేమాదులు విశాల ప్రపంచములో బాధపడు తనతోటి మానవులపై మనసార చూపవలెను. మానవసేవయే, మాధవసేవ అనెడి ఆర్యోక్తి హృద్గత మొనరించుకొనుట మన ప్రథమ కర్తవ్యమై యున్నది.

—x—

భార్య:-(భర్తతో) ఏమండీ, మీరీ పాడుపుద్యోగం వదిలేసి "జడ్జీ" ఉద్యోగం చెయ్యండీ. నేనీ బాధపడలేను.

భర్త:-ఏమిటే ఆ బాధ. వెధవజడ్జీ వుద్యోగం మనకెందుకే!

భార్య:-నేను ప్రక్కింటావిడతో మాట్లాడపోతే, పోట్లాడిందండీ. ఆవిడ నన్ను కోర్టుకెక్కిస్తానంది. మీరే జడ్జీగావుంటే నాపక్షమే పలికేవారుగదా! అని అన్నాలెండి.

♦ ♦ ♦

శ్యామల:-(తండ్రితో) నాన్నా! ఒకపని చేసేవాణ్ని కుదర్చండి. నేనీ కష్టం భరించలేను.

తండ్రి:-ఎందుకమ్మా? ఇప్పటికే ముగ్గురు పనివాళ్ళున్నారుగా!

శ్యామల:-పనికి కాదు నాన్నా! ఇంట్లో, చెల్లాయికీ, తమ్ముడికీ తగువులు తీర్చడానికి, ఒకణ్ని పెట్టండి.

'కుమారి'

హృదయవేదన

శ్రీమతి వడ్డి కృష్ణవేణి

అదిసాయంకాలము. కాలవదగ్గిర జనం గుంపులుగా వెడుతున్నారు. శవంకొట్టుకొని వచ్చిందని చెప్పుకుంటున్నారు. శవాన్ని గుర్తుపట్టి వెంకమ్మగారిదని తేల్చారు. "ఆమె మర్యాదస్తురాలని, అల్లుడి దూరాగతాలే ఆమె ప్రాణం తీశాయని" ఒకరు, "బ్రతికినన్నాళ్లు మహా బాధలు పడ్డదని" కొందరు, "భర్త బ్రతికున్నప్పుడు ఇద్దరూ అన్యోన్యంగా వుండేవారు. ఆయనతోనే పోయిందంతా" అని కొందరు, "అల్లుడు వచ్చాక తన్నేమో సుఖపెడ్తాడనుకుంది కాని, ఈవిధంగా తనప్రాణాలనే తీస్తాడనుకోలేదా యిల్లాల"ని, కొందరు, ఈవిధంగా చెప్పుకోవడమే కాని అసలుకారణం ఎవరూ చెప్పటం లేదు.

నాకు ఈ దృశ్యం చూడ్డంతోటే, హృదయం బరువెక్కింది. వెంటనే కాళ్లీడ్చుకుంటూ ఇంటికి వెడుతున్నాను. ఇంతలో ఒక ముసలమ్మ ఎదురొస్తూ "ఏమిటి నాయనా! ఆగోల" అంది. "ఎవరో వెంకమ్మగారట, ఈప్రక్క సందులో ఇల్లట, ఆమెశవం కాలవలో తేలిందని, జనం గుంపులుగా వెడుతున్నారు" అన్నాను. ఆముసలమ్మ చాలా ఆదుర్దాగా "అంతపనీ అయిందీ! నేను అనుకుంటూనే వున్నా, బలవంతాన చస్తుందని" అని కన్నీరు కార్చటం మొదలెట్టింది. ఆమె ఎవరో ఎందుకట్లా కన్నీరు కారుస్తోందో నాకేమి అర్థం కాలేదు.

"ఏమిటీ! మీకు ఆమె ఏం కావాలి?" అన్నా. "ఆమె మహా ఇల్లాలు. ఆవిడ చరిత్ర వింటే ఎవరకయినా కన్నీరు వస్తుంది. ఆమెది అదో జాతకంలే నాయనా, నాకు ఆమె ఏమీ కాదు. మా అమ్మాయిగారింటి ప్రక్క ఇల్లేలే ఆవిడది. ఆమె ఇంటి సంగతులన్ని మాకు తెలుస్తూనే వుంటాయి" అంది. నేను అడిగాము. ఆమెచరిత్ర ఏమిటో చెప్పమని. ఆవిడ ఈవిధంగా మొదలెట్టింది.

"వెంకమ్మ, సుబ్బయ్య భార్యాభర్తలు. వారు చాలా అన్యోన్యంగా, ఆదర్శంగా నుండేవారు. పేసి వెయ్యకుండా ఆస్తి ఉంది. ఏలోటూ లేకుండా సంతోషంగా కాలం గడిపుతున్నారా దంపతులు; కాని

వీరికున్న బాధ ఒక్కటే, పిల్లలు లేరని! కొన్ని రోజుల తర్వాత వెంకమ్మగారికి గర్భంకలిగింది పుట్టబోయేపిల్లకు సుబ్బయ్య చెంటి పిల్లలకు అవసరమైన వస్తువులు. ఉయ్యాల, మొదలయినవన్నీ కొని, పిల్ల నట్టింట్లో ఎప్పుడుతిరుగుతుందా అని ఎదురు చూస్తూ వుండేవాడు ఆడపిల్ల కలిగింది, ఆనాడు ఆయన, ఆనందంకు మేరలేదు. ఉత్సవం జరిపాడు. పిల్ల చిలకలా పెరిగింది. పెండ్లీడు వచ్చింది.

* * *

ఒకనాడు వెంకమ్మగారింట్లో చాలామంది మూగారు. ఆయన హఠాత్తుగా జబ్బుచేసి చనిపోయారు. పాపం! ఆమె దుఃఖానికి అంతులేదు. దహనసంస్కారాలు జరిగాయి. చుట్టాలు పన్నెండో రోజు అయాక ఎవరిళ్లకు వాళ్లెళ్లారు. సంపాదించిన ఆస్తివుంది కదా! ఎల్లాగైతేనేం ఆమె జీవయాత్ర సాగిస్తోంది.


ఆమెకున్నదల్లా ఒకటే దిగులు. పిల్ల పెళ్లివిషయం! చివరికి ఎలాగైతేనేం, ఒక అయ్యచేతిలోపెట్టి, ఇల్లరికం తెచ్చుకుంది. ఆనందంగానే గడిచి పోతూవుండేది. కాని విధి ఎల్లప్పుడూ ఒకేలాగే చూడదుకదా! ఆ ఆనందానికికూడా అంతరాయం కలిగే రోజులొచ్చాయి. ఆమె కష్టాలుకూడ మొదలయినాయి.

అల్లుడు చెడసావాసాలు మరిగాడు. పేకాట, త్రాగుడు, మొదలయిన దురభ్యాసాలకు లోనై, ఇంట్లో అత్తగారికి చెప్పకుండా, వస్తువులు తీసుకుపోవడం, భార్యను ఏడిపించి మెళ్లోనగలను తీసుకుపోయి అమ్మటం జరుగుతుండేది. ఒకరోజు అత్తగారు అల్లుణ్ణి మందలించింది. "ఆ అలవాట్లు మానమని" అత్తగారి మీదికి ఎదురు తిరిగాడు. భార్యను కొట్టటం, అదేమంటే, ఇంటికి రాననడం, ఈరకంగా కాలము గడుస్తున్నది. మధ్య మధ్య ఊళ్లో వాళ్లదగ్గిర బాకీలు చేయడం, "అవి తీరిస్తేనే గాని ఇంటికి రాన"ని అత్తగార్ని బెదరించడం, ఆవిడ నిజంగానే రాడేమో అల్లుణ్ణి వెళ్లగొట్టిందన్న పేరువస్తుందని, లోకానికి జడిసి అడిగినదంతా ఇస్తూవుండేది. ఇల్లా ఖర్చు చేస్తుంటే ఎంతడబ్బు నిలుస్తుంది. వున్న ఆస్తిలో మూడొకరాలు అమ్మాల్సి వచ్చింది. ఇంత డబ్బుఖర్చయినా, కూతురి కేమన్నా సుఖమా అంటే అదీలేదు. ప్రతిరోజు తాగి వచ్చి భార్యను నానాబాధలు పెట్టేవాడు. ఎంతని భరించగలదు ఆతల్లి ప్రాణం!

"ఎందుకు నాయినా తప్పులేకుండా కొడ్తావు" అని అడిగితే, 'నాభార్య- నాయిష్టం' అనే సమాధానం! నానాతిప్పలు పెట్టేవాడు. అఖరుకు వున్న ఆ స్తిని తనకు వ్రాసియిమ్మని ప్రతిరోజు యింట్లోగోల! ఇంట్లో అల్లుడు కాలుపెట్టిన దగ్గిరనుంచి. ఈరోజు వరకు సంతోషంగా ఒకరోజైనా కడుపునిండా తిండితిని ఎరుగదు. ఏనిమిషానికి ఏమొస్తుందో అనేభయమే. అత్తగార్ని కొట్టే దాకా వచ్చింది అల్లుడి వ్యవహారం. ఇన్ని అనుభవాలయిన తర్వాత గ్రహించింది వెంకమ్మగారు ఇల్లరికం అంటే ఏమిటాని? ఏదో కాలం గడుస్తున్నది కదా అంటే భగవంతుడు ఆమెను ఇంకా పరీక్షిస్తున్నాడు కాబోలు. అల్లుడొచ్చి తనను సంతోష పెడ్తాడని, కొండంత ఆశతోవున్న వెంకమ్మ గారుఅల్లుడు ఇన్నికష్టాలు పెడ్తాడని కలలో కూడా అనుకోలేదు.

కానీ సంపాదన లేకపోయినా, వున్న దాంతోనయినా హాయిగా కాలం గడుపుకో వచ్చుకదా అంటే, అల్లుడి త్రాగుడుకు, జూదాలకు సరిపోతున్నది ఎంత డబ్బయినా! ఈ బాధ భరించలేక నుయ్యో, గొయ్యో చూచుకుంటానంటూ వుండేది. తను లేక పోతే కూతురు దిక్కులేని దవుతుందని "ఈభర్తచేతులలో అదిబ్రతక లేదని" విచారిస్తుండేది. ఎంత ఓర్పువహించినా, రోజు రోజుకీ దురభ్యాసాలు ఎక్కువయి భరించటం కష్టముగా వుండేది. ఆవిడ ఎంత కాలం అని భరిస్తుంది, కాలవకు ప్రాణాలు అర్పించింది కాబోలు" అని ముసలమ్మ నిట్టూర్పు విడిచింది. నేను హృదయ వేదనతో ఇంటికి పోయాను. ఆరాత్రంతా నిద్రపట్టలేదు. వెంకమ్మగారి విషయమే స్ఫురణకు వచ్చేది చాలారోజులదాకా!

——(0)——



రేడియో నాటిక

నైజగుణం

ఏకాంకిక

శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావు

(గతసంచిక తరువాయి)

[డిప్టీ ఇనస్పెక్టరు, నాగారావు వస్తారు.]

కర:-అయ్యా! ఇనస్పెక్టరుగారూ! నమస్కారం!

డి. ఇ:-నమస్కారం కరణంగారూ!

కర:-ఈలాగు దయచెయ్యండి తమరు.

డి. ఇ:-మంచిది.

కర:-ఈగదిలో కుర్చీమీద దయచెయ్యండి.

డి. ఇ:-ఆలాగే!

నా:-కరణంగారూ!

కర:-ఏమిటి నాగారావుగారూ!

నా:-(కరణంతో) నేను తతిమా పనులు కొన్ని చూసుకొని ఇక్కడున్నట్టుగా చక్కావస్తాను.

కర:-దానికేముంది. వెళ్లిరండి. మేమంతా ఉన్నాముకాదూ డిప్టీ ఇనస్పెక్టరుగారికి సేవచెయ్యడానికి.

నా:-సెలవు! (వెళతాడు)

కర:-అంతా క్షేమమా! తమకి టూర్‌లో అనుకూలంగానే ఉంటూందా? ఈప్రాంతమంతా వట్టి నాటుప్రదేశం. తిన్ననైన దారులు లేవంటే నమ్మండి.

డి. ఇ-ఏమిచేస్తాం! మా బళ్లు తిన్నగా ఉంటే మాకదేచాలు!

కర:-సరి! అవి మీదయా ధర్మభిక్షమీద ఆధారపడున్నాయి మీరు గట్టిగా కన్ను తెరిస్తే అక్కడేమీ ఉండదు.

డి. ఇ:-మన టీచరు మేనేజరు భూషణం కనపడడేం?

కర:-ఏమిటో! ఎప్పుడూ ఇంతే! నేను ముందే మనవి చేశానుకాదూ తమతో. తమరు గట్టికన్ను తెరిస్తే అందులో ఏమీ లేదని. ఏమిటో పాపం సొంత పనులమీద పగలనక, రాత్రనక తిరుగుతూంటాడు. సంసారమూ చూస్తే పెద్దది. వచ్చే రాబడా చెప్పతగినంత లేదు. ఏమిచేస్తాడు పాపం! అక్కడితో ఆగితే బాగుండును. ఊళ్లో అందరితోటి జట్టీలే, అల్లరులే! ఇతడు ఎప్పుడు వదిలిపోతాడా పరమేశ్వరుడా అని ఊరివారంతా వెయ్యి దేవుళ్లకి మొక్కుకొంటున్నారు.

డి. ఇ:-ఇంకేమి! చాలా బాగుంది! ఇటు బడిపనిచూస్తే ఇలాగుంది, అటు ఊళ్లో సఖ్యత చూస్తే అలాగుంది. అంతా మెచ్చుకోతగ్గట్టుగా ఉంది.

కర:-తమ కిదివరకు తెలిసిన విషయమే మళ్లీ మనవి చేస్తున్నాను. మన నాగా రావుపంతులు పేరట పాఠశాలను బదిలీ చేస్తానని భూషణం మూడు వందలు రొక్కం పుచ్చుకొన్నాడు.

డి. ఇ:-రొక్కమా!

కర:-మరే.

డి. ఇ:-బడిమేనేజిమెంటు చేస్తాడన్న సంగతి మాదగ్గరకి వచ్చిన కాగితాలను బట్టి ఇదివరకే తెలిసిందనుకోండి. ఈరొక్కం సంగతి మీరు చెవిని వేసేదాక తెలియదు.

కర:-ఏదో ఆనాగారావు పేరట చేసేస్తిరా ఎవరికీ పోరుండదు. అతను పాపం తలలో నాలుకలాగు మనవాళ్లందరి తోటీ మసులు కొంటూంటాడు.

డి. ఇ:-ఆలాగే కానియ్యండి.

[కాఫీ ఫలహారాలతో కరణంగారి అబ్బాయి వస్తాడు.]

కర:-తమరు కాస్త ఈకాఫీ ఫలహారాలు మొదట పుచ్చుకోండి.

డి. ఇ:-ఉ.

కర:-నేను ఇంటిలోకి వెళ్లి మళ్లీ ఇప్పుడే చక్కా వస్తాను.

డి. ఇ:-మంచిది.

(కరణం వెళతాడు)

[శీలశర్మ వస్తాడు]

శీల:-నమస్కారమండి ఇనస్పెక్టరుగారూ!

డి. ఇ:-ఏమిటి శీలశర్మా సంగతులు?

శీల:-మాటీచరు మేనేజరు భూషణంగారు తమ దర్శనంకోసం హెడ్‌క్వార్టర్సుకి వెళ్లడం, తమరు ఈరోజే దయచెయ్యడం జరిగింది. పాపం కదలక కదలక ఇవాళే ఊరినుంచి కదిలేడండి.

డి. ఇ:-అయ్యో వచ్చినప్పుడే అమావాశ్య కూడ వస్తుందిట!

శీల:-అదే ఆశ్చర్యంగా ఉందండి! తమరు దయచేసే ఈరోజునే అతనూ ఊరు విడిచి వెళ్లాలా అని.

డి. ఇ:-మేము మట్టుకు రోజూవచ్చి చూస్తామా ఏమిటి! వచ్చినరోజున ఎలాగుంటే ఎప్పుడూ ఆలాగే ఉందనుకొంటాం కాని.

శీల:-కాని మా మేనేజరు తరహాయే వేరండి.

డి. ఇ:-ఆమాట నిజమే!

శీల:-బడి, ఇల్లు తప్పితే మూడో ప్రశంస అతనెరగడండి.

డి. ఇ:-అని నీ అభిప్రాయం. ఈబడే అక్కర లేదని మీ మేనేజరుగారి అభిప్రాయం.

శీల:-అదేమిటండి బాబూ ఆలాగు సెల విస్తున్నారు!

డి. ఇ:-బడి బదిలీకి పెట్టుకొన్నాడు కాదూ! అదంతా రహస్యం కాబోలు. ఇంకా నీదాకా రాలేదు. వడ్లగింజలో బియ్యపు గింజలాంటి రహస్యం.

శీల:-అదేమిటండి! రామ! రామ!

డి. ఇ:-నేను చెప్పనే చెప్పేను కాదా నీకు తెలియదని!

[కరణం వస్తాడు]

కర:-అయ్యా! ఇనస్పెక్టరుగారూ! తమరు కాస్తసేపు విశ్రమించండి. ఈపనులిలాగే ఉంటూంటాయి. ఎండలో ప్రయాణం, మార్గాయాసం, బడిపరీక్ష! శీలశర్మగారూ! మీరుమళ్లీ ఇనస్పెక్టరుగారి దర్శనం చేద్దురుగాని.

శీల:-మంచిది. అయ్యా సెలవండి!

డి. ఇ:-ఊ!

(శీలశర్మ వెళతాడు) కరణంగారూ! మీరు నాకోసం ఏమీశ్రమపడవద్దు.

కర:-మాకుశ్రమ ఒకటా! మా ప్రయత్నాలవల్ల మీకు ఏకాస్త అనుకూలం కలిగినా మాకదేపదివేలు.

డి. ఇ:-నేను ఈ ఒక్కపూటే ఉండేది. సాయంత్రం తిరిగి హెడ్‌క్వార్టర్సుకి వెళ్లిపోతాను. అక్కడ ఎప్పుడూ మా ఎత్తు కాగితాలు సిద్ధంగా ఉంటాయి. దానికది తొందర, తణిఖీకి తణిఖీ తొందర! ఇలాగు సతమతమవుతూంటాము.

కర:-చిత్తం చిత్తం!

డి. ఇ:-మీరు మా కోసమే మీ పెద్ద ప్రయత్నం పెట్టుకోవద్దు.

కర:-అబ్బెబ్బే! భోంచేసి కాస్తఫలహారం పుచ్చుకొని ఆతర్వాత తమ యిష్టం. నేను ఇంట్లోకి వెళ్లి వస్తా.

డి. ఇ:-మంచిది.

(కరణం వెళతాడు)

[నాగారావు వస్తాడు]

నా:-నమస్కారమండి!

డి. ఇ:-నాగారావూ! ఏమిటయ్యా విశేషాలు?

నా:-అంతా తమ దయేనండి. అంతకంటే విశేషమేముందండి.

డి. ఇ:-నెమ్మదిగా టీచరు మేనేజరుగారి వవుతున్నావులే! ఇంకేమి! నీకాగితాలు మాచేతికందేయి.

నా:-అంతా తమ ఆశీర్వచన చలవే!

డి. ఇ:-ఈలోకంలో అదృష్టవంతుణ్ణి చెడిపేవాడు లేడు, దురదృష్టవంతుణ్ణి బాగు చేసేవాడు లేడు.

నా:-అంతా తమరు పెట్టిన భిక్షే!

డి. ఇ: మరి సాయంత్రం ఊరికి పోతున్నాను.

నా:-తమరెక్కడికంటె అక్కడికి బండి సిద్ధంగా ఉందండి.

డి. ఇ:-మరెక్కడికీలేదు. తిరిగి హెడ్‌క్వార్టర్సుకే!

నా:-తమ ఇష్టం! మీరు కాస్త విశ్రమించండి. మళ్లీప్రయాణం సిద్ధమవుతూంది.

డి. ఇ:-ఊ.

నా:-సెలవండి. మళ్లీ దర్శనం చేస్తాను.

డి. ఇ:-వెళ్లిరా.

(నాగారావు వెళతాడు)

ఆరోరంగం

[భూషణం ఇల్లు]

భూ:- నేను వెళ్లక వెళ్లక ఊరువిడిచి వెళ్లడ మేమిటి! ఇనస్పెక్టరుగారు రావడ మేమిటి! అంతా విచిత్రంగా ఉంది! నాఖర్మం ఏమీ బాగున్నట్టుగా కన బడదు. సరియైన దారిలేని ఈనాటున ఈరాళ్లలో ఈముళ్లలో ఎంతశ్రమ పడి పరుగెత్తుకొంటూ వచ్చేనో ఆపర మేశ్వరుడికే ఎరుక!

[శీలశర్మ వస్తాడు]

శీల:- భూషణంగారూ!

భూ:- ఆ! ఆ! శీలశర్మగారూ!

శీల: మీకోసం ప్రతిక్షణం ఇలాగు రెప్ప కొట్టకుండా చూస్తున్నాను. మీ ఇంటికి ఇప్పటికి పదిమార్లైనా తిరిగే నంటే నమ్మండి.

భూ:- శర్మగారూ! నాకేమీ ఆలోచన పోవడం లేదు.

శీల:- పరిస్థితులుచూస్తే నాకు అసలు దిక్కు-తోచడం లేదు, కానుగాని భూషణం గారూ! మనలో మనమాట! మీరే మేనా బడిమేనేజిమెంటు ట్రాన్స్‌ఫర్ కి దరఖాస్తు పెట్టేరా ఏమిటి కొంపతీసి!

భూ:- అదేమిటండి ఆమాటలు! ఆపనిచేసి ఇహ మట్టితినడమొక్క-టే తరువాయి!

శీల:- ఎంతచిత్రం! అదికాదు! మీరు తొందర పడబోకండి, నేనోమాట చెప్తానుకాని.

నేను ఇవాళ ఇనస్పెక్టరుగారితో మాట్లాడేటప్పుడూ అదేసంగతి బయ టికి వచ్చింది. వెనక కరణంగారితో సంభాషిస్తూన్నప్పుడూ ఆయన నర్మ గర్భంగా సూచించేడు. కాని నాకు దాని అర్థం అప్పుడు బోధపడలేదు. ఇప్పుడు బోధ పడుతూంది.

భూ: అదేమిటి కొత్తపిడుగు!

శీల:- అది మీ కేకాదు, మా అందరికీ పిడుగే! చెట్టు మీద పిడుగు పడితే చెట్టుతో పాటు దాని నాశ్రయించు కొన్న పక్షులన్నీ కూడ మల మల మాడి చక్కా-పోతాయి మాగతిఅంతే!

భూ:- అసలు సంగతేమిటో చెప్పండి.

శీల:- నాకూ అంతకంటే చెప్పడానికేమీ తోచడంలేదు. సరే కాని ఇవాళ మిమ్మల్ని ఊరికి వెళ్లమని సలహా ఇచ్చిన పెద్దమనిషి ఎవరు?

భూ:- ఆ నాగారావు చెప్పేడు.

శీల: రామ! రామ! ఆస్టేటుమెంటుకోసం మీరు స్వయంగా ఊరు వెళ్లాలిటండీ! మాబోటి వాడిని ఎవడినేనా వెళ్లి ఇచ్చి రమ్మంటే కాకపోయేనా! లేక రేపటి పోస్టులో పడవేస్తే మట్టుకు ఏమికొంప లంటుకు పోతాయుని. అదీ కాకపోతే రిజిస్టర్డు పోస్టులో పడేస్తే పదిలంగా చేరక పోయేనా! అంతా అనవసరపు బెడద తెచ్చి పెట్టుకొన్నారు.

భూ:-ఇప్పుడు నాకూ అలాగే తోస్తూంది.

శీల:-మొదట ఈ పుట్టి మునక ఏమిటో సరిగా కనుక్కోండి.

భూ:-ఎవరినడగమన్నారు?

శీల:-ఇదిగో! ఇనస్పెక్టరుగారు మరొక గంటకో, గంటన్నరకో ఊరువిడిచి వెళ్లిపోతారు. అందుకని నేను మీకోసం ఆదుర్దాపడిచస్తున్నాను. ఇంతవరకు మన అదృష్టం బాగానే ఉంది. ఆయన ఊళ్లోనే ఉన్నారు. అంచేత మీరు వారి దర్శనం చేసుకొని చెప్పవలసిన దేమో చెప్పుకొని 'తప్పులుంటే క్షమించ' మని కాళ్లమీద పడండి.

భూ:-నువ్వు చెప్పినట్టు చేస్తేనేగాని బతికే ఎత్తు కనబడదు.

శీల:-పదండి మొదట! ఇంకా చూస్తారేమిటి!

భూ:-నువ్వు కూడా తోడురా.

శీల:-వస్తున్నా అడుగు వెయ్యండి!

(వెళతారు)

ఏడవరంగం

[ఇనస్పెక్టరుగారి విడిదిముందు నాగారావు కనిపెట్టుకొని ఉంటాడు.]

నా:-అన్నన్నా! ఎంత పని జరిగింది! అదుగో భూషణం అప్పుడే ఊళ్లోకి వచ్చేశాడే!

[భూషణం శీలశర్మ, వస్తారు.]

నా:-అయ్యా భూషణం పంతులుగారూ! నమస్కారాలు! ఏమిటి హెడ్ క్వార్టర్సు విశేషాలు?

భూ:-నాగారావుగారూ! ఇనస్పెక్టరుగారు మన ఊరు బయలుదేరేరని హెడ్ క్వార్టర్సులో విని మేఘాలమీద చక్కా వచ్చాను. ఇంకా నా అదృష్టం బాగుంది వారు ఊరు దాటిపోలేదు.

నా:-మీతాబేదారులం మేమంతా ఉండగా మీకు కంగారేమిటండి భూషణం గారూ! మీరు చల్లగా ఇంటికి వెళ్లి ఒక్క గంటసేపు కాస్త శ్రమ తీర్చుకొని రండి.

భూ:-ఇంకా శ్రమతీర్చుకోడం కాదునాయెడం!

నా:-అదేమిటండీ ఆమాటలు!

భూ:-ఇప్పటికే కొంప మునగడానికి సిద్ధంగా ఉందిట!

నా:-ఏమిటో పిచ్చిభ్రమ! మేమంతా లేము టండి!

భూ:-లేరని చెప్పలేదుగా.

నా:-అయితే ఇప్పుడేమి చేస్తానంటారు.

భూ:-ఒక్కమారు అయ్యగారి దర్శనం చేసుకొని వస్తాను.

నా:-వారు విశ్రమిస్తున్నారు. ఈవేళప్పుడు ఎదుట పడితే ఏమి కోపపడతారో ఏమిటో!

(సశేషము)

—: చెమిటి నాటకం :—

శ్రీ అవ్వారి వేంకటేశ్వరశర్మ

ఒకరోజున ఒకరైతు పొలంనించీవస్తూ, దోవలో వొక బాటసారితో కలుసుకొని "యేవూరు బాబూ మీది?" అంటాడు.

గిరిభట్టు:-మాదా పావులూరు నాయనా! మీది యే గ్రామం?

రైతు:-మాది కనపడే ఆ వూరు లెండి.

గిరి:-వుప్పుమావులూరు యిక్కడికి ఇంకా యెంత దూరంవుంది నాయనా!

రైతు:-ఒకటిన్నర ఆమడ దూరంవుంది.

గిరి:-(తనలో) అయ్యో! యిప్పటికే పది ఘడియల పొద్దెక్కిందే! యీ ఆరుకోసులూ నడిచేటప్పటికి భోజనంవేళ మిగిలిపోవడమే కాకుండా యీ వేసంగిలో నాలికయెండి యెక్కడన్నా పడిపోతానేమో! యిహ యిప్పుడు ప్రయాణం చేస్తే నా ప్రాణాలు నిలుస్తయ్యనిగూడా తోచదు. (పైకి) మీ గ్రామంలో బ్రాహ్మణ కుటుంబాలెన్ని వున్నాయి బాబూ!

రైతు:-యెందుకు నాయనా! మా గ్రామంలో బ్రాహ్మలంతగాలేరే! వొక్క యిల్లు వర్ధనమ్మగారిది మాత్రంవుంది. యెందుకూ?

గిరి:-యేంలేదు. నేను ఉప్పుమావులూరు పోవాలి. ఆ వూళ్ళో మా బంధువులుంటే పోయిరావలసొచ్చింది. ఆ వూరు చేరేటప్పటికి బాగా అన్నంవేళ మిగిలేటట్లున్నది. దోవలో అడ్డం పడ్తానేమోనని భయంగాగూడావుంది. యెక్కడన్నా భోంచేసి వెళ్దామని.

రైతు:-అయ్యో! బాబూ! ఆ ముండే! యెంగిలిచేత్తో కాకికిగూడా విదిలించదే. భోజనమే? పెట్టడమే? బొత్తిగా? నల్లమేకను తెచ్చుకోవాల్సిందే. ఆ అసాధ్యపు ముండదగ్గర యెవరి మాటలూ యేంసాగవు బాబా! యెండెక్కుతున్నది మీకూ నాకూగూడా! తొందరపడి నడవటం మంచిది. నేను వెళ్లివస్తా. (అంటూ తొందరగా వెళ్తాడు.)

గిరి:-ఆ ముండ చాలా అసాధ్యపుముండ అన్నాడే! యెట్లాగబ్బా? కానీ నా సాయశక్తులా ప్రయత్నించి, యెట్లాగైనాసరే ఆ యింట్లో భోజనం చేసి మరీ పోవాలి. (అంటూ బయలుదేర్తాడు వూళ్ళోకి.)

గిరిభట్టు వూళ్ళోకివెళ్లి బ్రాహ్మణుల యిల్లు యెక్కడ? అని తెలుసుకున్నాడు. అక్కడికి వెళ్లేసరికి 12 గంట లయింది. వర్ధనమ్మగారివీధి గుమ్మం తలుపుతీసి వున్నది. వీపున దేవతార్చన మూటా, నెత్తిన కొద్దిగా చినిగిపోయిన తాటాకుల గొడుగూ, కాళ్లకు చెప్పులూ, వీటితో లోపల వాకిలివద్దకు యెకాయికీన స్వతంత్రంగావెళ్లి ముందుగావున్న పంచపాళీలో చెప్పులు విడుస్తున్నాడు.

ఈ సంగతి చూచిన వొక చిన్నది లోపలికివెళ్లి "బామ్మగారూ! యెవరోనండీ వొక ముసలాయన 50 యేండ్ల వాడుగా వున్నాడు, చేతులో గొడుగూ, వీపున మూటతో వచ్చాడు" అని చెప్పింది. తక్షణమే రివ్వున బయలుదేరి వర్ధనమ్మ వచ్చిచూచి "ఏమయ్యోయ్! ఎవరు నువ్వు? చెప్పులూ, గిప్పులూ యిక్కడ విడవటానికి వీల్లేదు" అని కఠిన స్వరంగల కంఠంతో అన్నది. గిరిభట్టు మనసులో యిదివరకు మార్గమధ్యంలో ఆలోచించుకుని వుంచిన నాటకాన్ని ప్రారంభించసాగాడు. అతి చెమిటి వాడిలాగా చెవుకు చెయ్యి అడ్డంపెట్టుకొని, "ఏవూరినించి వస్తున్నా వంటారూ? పావులూర్నించీ. వుప్పుమావులూళ్ళో మా బంధువుల యింటికి పోతున్నానమ్మా!"

వర్ధ:- కాదయ్యా! మాయింట్లో వద్దంటున్నా.

గిరి:- ఏమంటారమ్మా! యెందుకు పోతున్నా నంటారూ? బంధువుల్ని చూచి చాలాకాల మయింది. చూచి వద్దామని పోతున్నా తల్లీ!

వర్ధ:- (పెద్దగా) కాదయ్యా! మాయింట్లో వల్ల కాదు అంటున్నా.

గిరి:- ఏమంటారూ? మొగవాళ్లు ఇంట్లో లేరంటారూ? ఎట్లా తల్లీ! అకాలమయింది. కానీలే, యేంచేస్తాను? మగవాళ్లు వచ్చిందాకానే వుంటానులెండి.

వర్ధ:- కాదయ్యా! భోజనాలు గీజనాలూ ఇక్కడ వీల్లేదు.

గిరి:- అమ్మా! యేమంటారూ? ఇవ్వాళెవరూ మగవాళ్లు రారంటారూ? పోనీలేమ్మా! ఎప్పుడూ మొగవాళ్లింట్లో వుంటారూ?

వర్ధ:- పోవయ్యా! అసలు వీల్లేదు.

గిరి:- ఏమంటారూ! పెద్దవాణ్ణిలే అమ్మా - బాగా వినిపించదు. కూరా నారా లేదంటారూ? పోనీలేతల్లీ! అన్నీ వున్న రోజులే వుంటాయా? మాయింట్లో మాత్రం రోజూ పచ్చికూరలతోనే తింటున్నామా? ఏదో పప్పూ పులుసూ వుంటుందిగా! చాలులెండి.

వర్ధ:- (విసుగుతో) ఓరి చెమిటి - నీ అమ్మకడుపు పూడ్చా! పోవయ్యా!

గిరి:- ఏమంటారూ? ఆడవాళ్లమే నంటారూ? కానీలేఅమ్మా? ఎట్లామరి అవసరమొచ్చి నప్పుడూ?

వర్ధ:- (దగ్గరికివచ్చి బిగ్గరగా) ఏమయ్యా! నీకేమైనా రోగమా? వినిపించుకోవేం?

గిరి:- ఏమంటారూ? పిల్లల్తో ఆలస్యమౌతుందంటారూ? కానీలే తల్లీ! రోజూ పెందలకాడే తింటున్నామా? ఈలోపల నేనూ స్నానం సంధ్యా చేసుకుంటానూ, సరిపోతుంది.

వర్ధ: (ప్రాణము విసిగి బేజారై) అమ్మాయ్! లక్ష్మీ! యీ చెమిటి ముండాకొడుకు ఇవ్వాళ మనకెక్కడ దాపరించాడే? సున్నైనా ఘట్టిగా చెప్పవే. (అని మనమరాలికి చార్జి వప్పగించి లోపలి పనులు సవరించుకుంటానికి గాబోలు వెళ్లింది.)

అప్పుడు మనుమరాలు లక్ష్మి, "ఏమయ్యోయ్! చెమిటి బ్రాహ్మడా! మా యింట్లోవల్లగాదు వెళ్ల మంటల్లేదుటయ్యా?" అని తన తెలివి తేటలను వుపయోగించి చూచింది.

గిరి.- ఏమంటా అమ్మాయ్! కాస్సేపు పడుకోమంటావు ఎండలో వచ్చానని (అంటున్నంతలో లోపలనుంచీ అపరకాళీ అన్నట్లు వర్ధనమ్మ వస్తూ "పడుకోమని కాదు, వాగులో దొర్లిస్తామంటున్నది" అన్నది. గిరిభట్టు "ఏమంటారమ్మా! పడుకుంటే నా స్నానం సంధ్యా వెనుక పడుతుందనా? నిజమేనమ్మా! స్నానంచేసివస్తా. చెంబివ్వం"డని మొండికి తిరిగాడు. వర్ధనమ్మకు విసుగుబుట్టి "ఎట్లాగో నీ తాడు తెంచుకోపో" అని పాషాణం బద్దలయ్యేటట్లు పలికింది.

ఇది విని ఆయన, మనసులో మనపన్నుగడ కొంతవరకూ ఫలించిందను కొని, వాకిట్లో నీళ్లతొట్టి దగ్గరనున్న ఆమె చెంబు తీసుకొని వెళ్లి, స్నానంచేసి, గుడ్డలు ఆరవేసుకొని, సంధ్యావందనాది కృత్యాలు కొంతవరకు పూర్తిచేసుకొని, బయలుదేరి మళ్లీ యీ గృహానికే చేరుకున్నాడు. వచ్చి అక్కడ ఒకపీట వుంటే కూర్చున్నాడు.

ఇష్టమున్నప్పటికీ లేకపోయినప్పటికీ, మొండికి బడ్డముండాకొడుకును యేంచేస్తారూ? కాబట్టి యీయన అతిచెమిటి ముండాకొడుకని వీరి అభిప్రాయమవటం చేత ఏ విషయానికైనా సంజ్ఞ చేయ్యసాగారు. కూర్చున్నతరువాత, కొరవున్న జపం వగైరా అంతా పూర్తి చేసుకున్నాడు. ఎట్లాగో విస్తరివేసి వడ్డించారు. భోజనసమయంలో ఏపదార్థం కావాలిసిందీ అడగటంకూడా సంజ్ఞతోనే జరిపాడు.

యీయనమాత్రం భోజనంచేసి. ఉదయంనుంచీ చేసిన ప్రయాణబడలిక, అకాలభోజనం బడలికా, తీరగలందులకై కొంతసేపు నిద్రబోయి, లేచి, కొంచెం మంచి తీర్థం పుచ్చుకోని, వెళ్లి వస్తానమ్మా! అని చెప్పాడు. వర్ధనమ్మగారు "నాయనా! తల్లు ఇవ్వాళ మావధ పట్టావుతండ్రీ!" అన్నది వినబడదుగదా! అని మామూలుగా.

"ఏమండోయ్! వర్ధనమ్మగారూ! మిమ్మల్ని నేనేంచేశానండీ? చెముడు యేకోశమందూ లేని నన్ను చెమిటి ముండాకొడుకుగా భావిస్తూ మీరు నానా తిట్లూ తిట్టేరు కాని "మీరొకందుకు పోస్తున్నారు, నేనొకందుకు తాగుతున్నా" నన్నట్లుగా మీరు భోజనం పెట్టకుండా వెళ్లగొట్టటానికి తిట్టారు. అకాలమై యెండ దెబ్బకు తట్టుకోలేక ఆకలిబాధకై 'ప్రాణవిత్తమానభంగ మందు...బొంకవచ్చు నఘము పొంద దధిప" అని భారతంలో చెప్పివుండటంచేత, "ఉదరనిమిత్తం బహుకృతవేషః" అన్నట్లుగా భోజనంకోసం అట్లానటించాను. క్షమించండి.

"నేను కేవలం యాచకులమాదిరిగా పీడించేవాణ్ణి కాదులెండి. నాకూదిబ్బోపాటో ఒక పాతిక యకరాల మామూలు పల్లంభూమివుంది. అగ్రహారీకుణ్ణి గూడా. మీరు భోజనం పరాయి వాళ్లకు పెట్టరని దారిలో ఒక పెద్ద మనిషి చెప్పి నాకు సహాయం చేశాడు. ఇహామిమ్మల్ని బ్రతిమిలాడినా ప్రయోజనముండదనీ, భోజనంచేయ్యకుండా అవతల నాగమ్యస్థానం చేరటం కష్టమనీ, మీతో అట్లా చెమిటివాడిలాగా నటించాను. మీరు తిట్టినతిట్లు నాకు బాగా వినబడుతూనే వున్నయి. కానీ, యిందుచేతనే వాటిని పాటించలేదు.

తల్లీ! యిదే విధంగా మీయింటికొక దూరపు బంధువుల్లో వాడు ధనికుడువస్తే మీరు ఎంతో హడావుడిగా స్నానానికి వేణ్ణీళ్లు కాచి యిచ్చి, రుద్దుకుంటానికి సబ్బులూ అవీ యిచ్చి, కూరలూ, పప్పులూ, పాయసాలు చేసి ప్రేమతో పెడ్తారు. కానీ అతనెన్ని చోట్లనో కాఫీ హోటళ్లు బాగుచేసి వచ్చిన వాడవటంచేత భోజనం తృప్తిగా చెయ్యక, విదిలించి, అటుకొంతా, ఇటుకొంతా, చిమ్మి పోతాడే! అదిమీకు ఐహిక సాధనమూ గాదు, ఆముష్మిక సాధనమూగాదు. మాబోటి అన్నాతురులకు భోజనం పచ్చడి మెతుకులతో పెట్టినా, పారెయ్యకుండా తృప్తిగా భుజిస్తారు. దీనివల్ల యిహమూ పరమూగూడా వుంటాయి గదా! తల్లీ! అని" చెప్పసాగాడు గిరిభట్టు.

వర్ధనమ్మ నివ్వెరబోయి "స్వామీ! తెలియక కొంతా, తెలిసిన కొంచమైనా ఆచరించటానికి బద్ధకించే ఆడవాళ్లం గాబట్టి అట్లా అన్నాను, మన్నించండి స్వామీ! మీరు నడిపిన నాటకమంతా నాకిప్పుడు జ్ఞానాన్ని కలిగించింది" అని అన్నది.

"తల్లులారా! శరీరాయాసానికి వెరిచి, అన్నాతురులకు భోజనమూ, దప్పిక అయిన వాళ్ళకు మంచి నీళ్ళూ, యివ్వటానికి మీరు వంకపెట్టితే పురుషులు మిమ్మల్నేం చెయ్యలేరు. కానీ మీరు ఐహికానికీ, ఆముష్మికానికీ, సాధనమైన మార్గం చూచుకుంటుండాలమ్మా!"

మన ప్రభుత్వంవారుగూడా యిప్పుడు చెప్పేదేమిటంటే 'మీరు సాధ్యమైనంతవరకూ బియ్యంతో పిండివంటలూ మొదలుగాగల యితరమైన ఆహారాలు చెయ్యటం మానుకొని మితంగా బియ్యాన్ని వుపయోగించుకొని, అన్నాతురులై బాధపడుతుండే తక్కిన మానవులకు సహాయపడవలసిందనేనమ్మా!"

అని హెచ్చరిస్తూ గిరిభట్టు తను వెళ్లాల్సిన గ్రామానికి బయలుదేరాడు.



అభ్యుదయము



శ్రీమతి కొమ్మూరి ఉషారాణి బి. ఎ.

శేఖర్ ఆనందరావుగారి ఏకైకపుత్రుడు. చిన్నప్పటినుంచి శేఖరంటే తండ్రికి ఎంతో ముద్దు. క్లాసులో అంత మంచి మార్కులు రాకపోయినా తప్పకుండా నెగ్గుకొచ్చేవాడు. తను చాలా అందమైనవాడనని, తెలివి తేటల్లో తన్ను మించిన వాళ్లు ఎవరూ లేరనీ అతనికి చాలా గర్వం అహంభావం ఉండేవి. దానికితోడు మనస్తత్వశాస్త్రం మొయిను సబ్జక్టుగా తీసుకోవడం అతని గర్వాన్ని హెచ్చుచేశాయి. ఇంటికి వచ్చిన ప్రతివాళ్లకీ తనకొడుకు మనస్తత్వ శాస్త్రాన్ని స్పెషలయిజు చేస్తున్నాడని గొప్పగా చెప్పుకునేవాడు ఆనందరావు.

శేఖర్‌ని అంత కురూపి అనడానికి వీల్లేదుగాని చూడటానికి చాలా గమ్మత్తుగా ఉండేవాడు. పొడుగ్గా, సన్నగా, చామనఛాయ రంగులో ఉండేవాడు. ప్రత్యేకాకర్షణ అతనిలో లేకపోయినా, అతన్ని చూచిన వాళ్లందరికీ మరొకసారి అతని ముఖం చూడాలనే కోరిక పుట్టేది. ఎంతో శ్రద్ధతో సన్నగా కత్తిరించిన అతని మీసాలు నవ్వినప్పుడు మరింత తమాషాగా ఉండేవి. శేఖర్ చాలా వింతయిన వ్యక్తి. సినిమాకి వెళ్తున్నా, బీచికి వెళ్తున్నా నల్లటి లావుపాటి పుస్తకాన్నతనెప్పుడూ చేతిలో పట్టుకు తిరుగుతూండేవాడు. బస్సులోనూ ట్రాములోనూ ప్రయాణం చేస్తున్నప్పుడు ఆ ప్రయాణం అయిదు నిముషాలు పట్టేదైనాసరే, చేతిలో పుస్తకాన్ని తెరిచి అందులోని పేజీలను తిరగేస్తూ ఉండేవాడు.

శేఖర్ ప్రవర్తన అతని స్నేహితులందరికీ కొంచెం ఆశ్చర్యాన్ని కలిగించాయి. కొందరు అతన్ని చూసి హేళన చేసేవారు. మరి కొందరు అతన్ని మెచ్చుకొనేవారు. సుదర్శనానికి మటుకు శేఖరంటే ఒక విధమైన ఆకర్షణ ఏర్పడింది. అతనికి శేఖరంటే ఎక్కువ యిష్టంకూడా లేదు. శేఖర్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమనీ అతనొక అతీతమైన స్వరూపమనీ అనుకునేవాడు సుదర్శనం.

ఒకరోజు యథాప్రకారం శేఖర్ కాలేజీకి బయలుదేరాడు. చేతిలో పుస్తకం తెరిచి వుంది. అతనికళ్లు పుస్తకంలోని పేజీలను తినేస్తున్నాయి. ఎందుకో అనుకోకుండా తలపైకెత్తి చూశాడు. ఎదురుగుండా ఒక అందమయిన అమ్మాయి కూర్చునివుంది కొంచెం నవనాగరీకిగా దుస్తులు ధరించినా దానికి తగ్గ అందం ఆమెలో వుంది, తలెత్తి ఆ అమ్మాయిని చూసిన శేఖర్ మళ్లా తల దించుకోలేదు. ఆఅమ్మాయి ఏమైనా అనుకుంటుందేమోనని కూడా అతనికి తోచలేదు.

గమ్యస్థానం రావడంవల్ల ఆ అమ్మాయి దిగిపోతూ అతన్ని గర్వంగా చూసింది.

ఆరోజంతా శేఖర్‌కి ఏమి తోచలేదు. అతనిలా అవడానికి కారణం ఏమిటి? మన స్తత్వశాస్త్రం చదువుతున్న తను ఆమాత్రం తెలుసుకోలేకపోతే ఎట్లా? వెంటనే పుస్తకాలన్నీ తిరగేశాడు. తను యింతకు ముందర చదివిన ప్రేమ కథలన్నిటినీ స్మరించుకున్నాడు. తనమీద తప్పకుండా ఆ అమ్మాయికి గూడా ప్రేమ పుట్టివుండాలని నిశ్చయించుకున్నాడు. రేడియోలో "ఎంత ఘాటు ప్రేమయో" "కాదుసుమా కల కాదుసుమా కలకాదుసుమా" పాటలు వచ్చినపుడు శేఖర్ ఉక్కిరి బిక్కిరి అయేవాడు.

అకస్మాత్తుగా ఓరోజున శేఖర్ సుదర్శనం యింటికి వెళ్లాడు పుస్తకం కోసరం. సుదర్శనం యింట్లో లేడు. శేఖర్ని ఆరోజు బస్సులో ఉక్కిరి బిక్కిరి చేసిన అమ్మాయి లోపల నుంచే వచ్చింది. స్నేహితుడు రాడని తెలిసినా శేఖర్ కుర్చీలో చతికిల బడ్డాడు. పార్వతి చదువుకున్నది కాబట్టి భర్త స్నేహితులతో మాట్లాడకపోతే బాగుండదని ఎదురుగా కూర్చుంది.

"మీ పేరు" అన్నాడు శేఖర్ పోజు పెట్టి.

"పార్వతి" అంది.

"ఎంత చక్కటిపేరు మీలాగా ఎంతో అందంగా" వుందన్నాడు శేఖర్. పార్వతి ఉలిక్కి పడింది. ఇతని కేమైనా పైత్యమేమో ననుకుంది. వెంటనే యిలా అంటు కున్నాడు శేఖర్. "మిమ్మల్ని బస్సులో చూచినప్పటినుంచి నాలో ఎన్నడూ లేని ఆనందం ఉత్సాహం బయలుదేరాయి. అంధకార బంధురంలో వున్న నాయీ జీవితానికి మీ చూపులు ఒక వెలుగు నిచ్చాయి. ఇంతకంటే నేనిప్పుడేమి చెప్ప లేను" అంటూ గిరుక్కున తిరిగి వెళ్లి పోయాడు.

పార్వతికి ముందర కోపం వచ్చింది. తరువాత పడీ పడీ నవ్వటం మొదలెట్టింది. ఎందుకో భర్తకి ఈసంగతి చెప్పటానికి వెనుదీసింది. శేఖరానికి కొంచెం పిచ్చేమో ననుకుంది. ఆ తరువాత శేఖర్ తరుచూ సుదర్శనం యింటికి వెళ్లేవాడు. వాళ్ల సంభాషణల్లో పార్వతికూడా అప్పుడప్పుడూ పాల్గొనేది. అవసరం లేకపోటలో మరే కారణం చేతనో సుదర్శనం పార్వతి తన భార్యయని శేఖర్‌కి చెప్పలేదు. పార్వతి అనుకున్నట్లు సుదర్శనం పిచ్చివాడి చేష్ట నలు చూపకపోయినా, ఆతని అర్ధనిమీలిత నేత్రాలూ వంకర చూపులూ ఆమెకు బాధ కలిగించేవి. ఏవిషయం తర్కించినా తన్నుమించిన తెలివైనవాడు లేడనీ, లోకంలో వున్న సమస్త విషయాలూ తనకే తెలుసుననే అతని అహంభావం పార్వతికి అతనిమీద అసహ్యాన్ని హెచ్చు చేశాయి.

త్వరలోనే శేఖర్ కీ సుదర్శనానికీ పార్వతికీ మధ్యవున్న సంబంధం తెలిసింది. కాని అతను కొంచెంగూడా చలించలేదు. తమాషా ఏమిటంటే అతనికి పార్వతి మీద "లవ్" ఎక్కువయింది. ఈ దుర్వార్త విన్న వెంటనే యింటికివెళ్ళి గస్టోవు ఫ్లాబర్టు వ్రాసిన "మాడమ్ బవరీ" 'అన్నాకరేనా' మొదలగు పుస్తకాలని తిరగేసాడు. పెళ్ళి కాని స్త్రీని ప్రేమించడంకంటె, పెళ్ళయిన స్త్రీని ప్రేమించి, ఆమెచేతను ప్రేమించబడి, వారు సంఘాన్ని ఎదిరించడంలోనే గొప్ప తనం వుందనుకున్నాడు. అందరు నడిచిన త్రోవనే తనెందుకు నడవాలి? ఈవివాహం తను చేసుకుంటే ఆంధ్ర దేశంలో — అబ్బ! ఆంధ్ర దేశంలో ఏమిటి హిందూ సంఘము లోనే తను పెద్ద విప్లవం తీసుకువచ్చిన వాడవుతాడు.

క్రమంగా శేఖర్ దృష్టి 'లా' పుస్తకాల మీదికి మళ్ళింది. సుదర్శనానికి విడాకులిచ్చి పార్వతి తన్నెలా వివాహం చేసుకోవచ్చో వారిహక్కులేమిటో చాలా శ్రద్ధతో చదవ నారంభించాడు. ఆతనిలో ప్రేమ హెచ్చు స్థాయిలో నుండటంచేత, పరీక్ష పుస్తకాలకి కొంచెం విశ్రాంతి యిచ్చాడు, ఆ యేడు బి. ఏ. పరీక్షలు వ్రాస్తున్నప్పుడు అతనికి 'అన్నా కరేనా' 'మాడమ్ బవరీ' జ్ఞాపకం వచ్చారు. పరీక్ష తప్పాడు.

ఫలితాలు వచ్చిన నాటి సాయంత్రం పల్చటి లాల్చీ, పైజామా వేసుకొని, నోట్లో సిగరెట్టుతో పార్వతి గుమ్మం ఎక్కాడు. "మీకివాళ ఒక శుభ వార్త చెప్పడానికి వచ్చాను. నేను పరీక్ష తప్పాను" అన్నాడు. గుడిపాటి వెంకటచలాన్ని తల్చుకుంటూ "అయ్యో పాపం! ఒక ఏడంతా వృథా అవుతుంది" అంది పార్వతి.

"వృథా ఎందుకు అవుతుంది. వెన్నెలుండగా చంద్రుడి జీవితం వృథా అవుతుందా" అన్నాడు శేఖర్ చిరునవ్వుతో.

"మీమాటలు నాకర్థం కావటం లేదు" అంది పార్వతి చిరాగ్గా.

"అర్థం ఎలా అవుతుంది. ప్రేమ గుడ్డిది. ఇదిగో మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నాను, మనిద్దరం వివాహం చేసుకుందాం. సంఘాన్ని ఎదిరిద్దాం, లోకాన్ని ధిక్కరిద్దాం. అన్నట్లు మీరెప్పుడైనా చలంగారి కథలు చదివారా? మంచి ప్లీడర్ని పెట్టి మీకు విడాకులిప్పిస్తాను. మన ప్రేమకెవరూ అడ్డుగాలేరు. పుస్తె కట్టినంత మాత్రాన భర్తలవుతారా చలం అన్నట్టు. మీరు నన్ను ప్రేమిస్తున్నారు. మీకాసంగతి బాగా తెలుసు. మీ స్త్రీల మనస్తత్వం అదే. బయటికి చెప్పడానికి భయపడ్తారు. ఇది ఇరవయ్యవ శతాబ్దం. మన సంస్కారం, విజ్ఞానం చాలా ముందంజ వేశాయి. విజ్ఞానం బాగా అలవడి కావాలంటే మనుష్యుల్లో మార్పు

రావాలి. ఆ మార్పు ఒక్క రాజకీయకంగా గాక సాంఘికంగాగూడా రావాలి. పాశ్చాత్య దేశాల్లో చూడండి ఎంత స్వేచ్ఛననుభవిస్తారో స్త్రీ పురుషులు. మీరు నేనూ గూడా చదువుకున్నాం ఇంత చదువూ చదివి, ఇన్ని పాశ్చాత్య నవలలు పఠించిన మనం ఇంత మాత్రం సాహసించలేకపోతే ఎట్లా? త్వరపడండి. మీ జవాబు ఏమిటి' అన్నాడు శేఖర్ గుక్క తిప్పుకోకుండా.

"శేఖర్ గారూ మిమ్మల్ని చూస్తూంటే నాకు చాలా జాలివేస్తూంది. మీరడిగిన చలం పుస్తకాలు నేనేమి చదవలేదు. నాకూ సుదర్శనానికీ అయిదేళ్ల క్రిందట వివాహం అయింది. అప్పుడు ప్రేమంటే నాకేమీ తెలియదు. ఆయనే నన్ను యింటర్మీడియేటు వరకు చదివించారు. మేమిద్దరం పెళ్లిముందర కథల్లో లాగ ప్రేమించుకోకపోయినా ఇప్పుడు చాలా అన్యోన్యంగా వుంటున్నాము. విజ్ఞానం పెంపొందించాలంటే మీరన్నట్లు మన హిందువులు కొంతవరకు పాశ్చాత్యులను అనుకరించి బాగుపడాలనుకునేవారు ఇతరుల్లో వుండే మంచిని గాని చెడునిగాని ఎప్పుడూ అనుకరించరు. పాశ్చాత్య పద్ధతులలో వుండే మంచిని మనం అనుకరించవచ్చు కాని మన సంఘ మర్యాదలు, నైతిక జీవనం వారి జీవనానికి విరుద్ధంగా వుంటుంది మీరు నిజంగా చదువుకుని సంస్కారం అలవరచుకోవాలంటే ఇటువంటిపిచ్చి అభిప్రాయాలను మానుకోండి. అభ్యుదయం, ముందంజ, సంస్కారం అంటే ఇవికావు. మీరు చాలా పొరబడుతున్నారు" అన్నది.

ఆతరువాత శేఖర్ మూర్ఛపోయాడో, పిచ్చెక్కి పిచ్చాసుపత్రికి చేర్చబడ్డాడో ఎవరూ సరిగ్గా చెప్పలేదు. పార్వతి ఆసంగతి అడుగుతే నవ్వుతుంది. ఈకథంతావిన్న సుదర్శనానికి పెద్దషాక్ యిచ్చింది. ఇప్పటికీ పార్వతి అంటూవుంటుంది.

"ఈకాలం కుర్రాళ్లకి మరీ పైత్యం ఎక్కువవుతోందని".

వెంకటకృష్ణయ్యగారు మధ్యరకము రైతు. ఆయనకు ఐదుగురు కుమార్తెలు, ఒక్క కుమారుడు. ఆయన కుటుంబము పూర్వమునుండి చాల గౌరవము గలది. ఆయన భార్య లక్ష్మమ్మ చాల అణకువగల మనిషి. ఉన్నదానితోనే సంతృప్తి పొందుతూ చాల పొదుపుగా వాడుకుంటూ ఉండేది. వారి ఇల్లు అతిథి సత్కారమునకు ఆయువుపట్టు. వెంకటకృష్ణయ్య గారుకూడ చాల మర్యాదగల మనిషి, సత్ప్రవర్తన కలవాడు. వారి పుణ్యఫలమేమో యన్నట్లు వారి సంతతి చాల సౌందర్యముగలది. వారి చిన్నకూతురు "నీరజ" అందములకుప్ప, సుగుణములరాశి.

"పెండ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు" అన్నట్లు ఈ రోజులలో ఆడపిల్లల పెండ్లి మాటలతో కాదు. ప్రతికన్యాదాతను కట్నముల పెనుభూతము వేధిస్తూ ఉన్నది. పెండ్లి ఈడుకొచ్చినపిల్ల ఉన్నదంటే వారి తలిదండ్రుల గుండెలమీద కుంపటే, వారి వేదనను కన్యాదాతలే తెలిసికొనగలరు. ఆస్తి తే మన వెంకట కృష్ణయ్యగారిది. కాని వారి గౌరవము వలనను, ఏదో ఇదివరలో నిల్వవున్న డబ్బుతో, ఇంక కొంతపొలము విక్రయించి తన నల్గురి కూతుండ్ల పెండ్లి చేయగలిగెను. పెండ్లికొడుకులు కూడ మధ్య రకము కుటుంబములకు చెందినవారే. అందమైన అమ్మాయిలను చేసుకొనుటలో ఏమీ సంకోచించలేదు.

వెంకటకృష్ణయ్యగారి నాల్గవకుమార్తె శైలజ వివాహమై ఇప్పటికి నాల్గు సంవత్సరములైనది. ఇప్పుడు నీరజకు యుక్తవయసు వచ్చినది. ఈమె రజస్వలై మూడు సంవత్సరములైనది. ఈమె అన్నకు 21 సంవత్సరముల వయసు. కాలేజీలో B. A. చదువుతూ ఉన్నాడు. నీరజ వివాహమును గురించి వెంకట కృష్ణయ్యగారికి విచారము ఎక్కువాయెను. నీరజ వివాహమునకు తండ్రి పడరానిపాటులేదు. ఆమె కొరకు వరాన్వేషణ చేయనిచోటులేదు. ఎక్కడ ఎవ్వరూ నీరజను అడిగినవారేలేరు. "నీరజ" అన్న "రామారావు" చాల సరదాగలమనిషి పట్టుదలగలవాడు. తలిదండ్రుల సుఖమే తన సుఖముగ భావించేవాడు, తల్లి తండ్రుల ఈ విచారము ఆయనను చాల కలత పెట్టుతూ ఉండేది. అందువలన ఆయన తన ఆస్తిలో చాల భాగము తన ముద్దు చెల్లెలకు అప్ప చెప్పుటకు కూడ సిద్ధమయ్యెను.

చిన్నతనమునుండి నీరజను ఇవ్వవలెనని కనిపెట్టుకొనిఉన్న మోహన్ రావు కట్నమునకాశించి వేరొకచోట వివాహమాడెను. ఆయనకు వచ్చు 20 వేల కట్నముమీద వెంకట కృష్ణయ్యగారు ఇచ్చు 5 వేలు తృణముగా తోచెను. "నీరజ" శీల, సౌందర్యములను ఊహించడాయెను. మోహన్ రావు డబ్బుకొరకు శారదను పెండ్లాడినాడేగాని ఆయన మనసు నీరజ సౌందర్యోపాసనే చేయుచుండెను. మోహన్ రావు నీరజకు వేలు తప్పిన మేనత్తకుమారుడే. అదే గ్రామము. ఏదో అదనుచూచి నీరజను పొందవలెనని సమయము కొరకు నిరీక్షిస్తూ ఉండేవాడు.

ఒకనాటి సంఘటన నీరజ తల్లి తండ్రులు, అన్న, గ్రామములో లేరు. గ్రామములో వారి ఇల్లు కొంచెము పెడగా ఉండేది. నీరజ చాలధైర్యము గలది, సాహసముగలది, ఆత్మ విశ్వాసమునకు ఆలవాలము. అదను కొరకు వేచియున్న మోహన్‌కు మంచి సమయము దొరికినది. నీరజను వశపరచుకొనుటకు ఇదేమంచి సమయమని భావించి తనను చాల శృంగారించుకొని పేపరు చేత పట్టుకొని వెంకట కృష్ణయ్యగారింటికి వచ్చెను. ఆ సమయమున నీరజ వరండాలో కూర్చుని ఏదో వ్యాసము వ్రాస్తూయుండెను. అప్పుడప్పుడు మోహన్ వారింటికి వస్తూ ఉండుటవలన నీరజకు మోహన్ రాక బిడియము కలిగించలేదు. మోహన్ నీరజా! నాన్నగారు లేరూ? అనెను. నీరజ లేరంటూనే ఇంట్లోకి వెళ్లిపోయెను. మోహన్ కూడ ఆమె వెంట, ఇంట్లోకి వెళ్లి ఇట్లు ప్రేలమొదలిడెను —

"నీరజా! రాత్రింబగళ్లు నీ కొరకు పరితపించుచుంటిని. శారదను వివాహమాడుటలో పొరబడితినని ఇప్పుడు గ్రహించితిని. ఇప్పుడు నీ సౌందర్యము నాకవగతమయ్యెను. కలువరేకులవంటి నీ కన్నులు

నన్ను మంత్రముగ్ధుణ్ణి చేయుచున్నవి. నీ రూపము మఱచెదమన్నను మఱపురాకయున్నది. ఎవ్వరూలేని ఈ సమయమునే నీవు నా కోరిక తీర్చగలవని నీకు నా బాధ తెలుపుటకు వచ్చితిని. నీవు నీ లేత బుగ్గల మీద ముద్దు పెట్టుకొనుటకు ఒక్కసారి స్థానమిమ్ము" అంటూ ఆమెను చేరబోయెను. ఇప్పటివరకు ఈ విపత్కర పరిస్థితికి నిర్ఘాంత పోతూ విగ్రహములాగ నుంచునియున్న నీరజకు తెలివివచ్చెను. ఆమె దూరముగా తొలగి ఇట్లు చీవాట్లు పెట్టెను—

"నీచుడా! విద్యను, రూపమును, గౌరవమును, బాంధవ్యమును కూడ చూడక, చిన్నతనమునుండి కని పెట్టుకొనియున్న నా తండ్రిని వంచనచేసి ధనాపేక్ష చే వేరొకచోట వివాహమాడితివి. ఈ రోజున ఈ విధముగా నన్ను వంచించ ప్రయత్నిస్తుంటివి. ఈ రోజున నన్ను నీధనాపేక్షచేనైన లేక వేరొక విధముగానైన నన్ను పొంద ప్రయత్నిస్తుంటివి. స్త్రీ అనగా ఆటవస్తువని అవసరమైనప్పుడు ఉపయోగించుకొనవచ్చని భావించితివి కాబోలు. నీవు తలచినట్లు స్త్రీ ఆటవస్తువు కాదు. స్త్రీకి మానుషము అస్తిత్వము ఉన్నది. అవసరమైతే అఖండ బ్రహ్మచర్యము గడుపుతూ అవివాహితగానే ఉండగలదు. నేటికిని భారతగౌరవము స్త్రీ శీలముల సద్గుణములవలనే నిలబడియున్నదని జ్ఞాపకముంచుకొనుము. మీవంటి తుచ్ఛులు అమ్ముడు పోతూఉంటే మావంటి శీలవతులు బ్రహ్మచర్యవ్రతముతో సమాజములో చైతన్యము తేగలరని నమ్ము. స్త్రీ అంటే బజారులోని సరకులాంటిది, డబ్బుకు లొంగునని తలచితివి కాబోలు. భారతస్త్రీకి ధనముకంటె, ప్రాణంబుకంటె మానమే ప్రధానమని స్మరణకు తెచ్చుకొనుము. అవివాహితగా నున్నాననని నీ వశమగుదునని తలచితివా? కీర్తివంతమైన నా వంశమును అప్రతిష్టపాలు చేయ సమకట్టితివా? ముందు నీవు నాగడపజగి మాట్లాడుము" అని హెచ్చరించెను. కాని కామాంధునకు మంచి చెడుగులు తెలియువుగదా! నీరజ మందలింపులతో మోహన్ మనసు మారదయ్యె. నీరజకు ఏమీ తోచలేదు. దగ్గరలోనే ఉన్న ఒక తప్పాలా తీసుకొని నీరజ బలముకొలది అతని తలమీద కొట్టెను. మోహన్ తల పగిలెను. దానితో మోహన్ యొక్క మొహము క్రౌర్యముగా మారెను. ఆ బాధతో చేయునది లేక మోహన్ స్టేషనుకివెళ్ళి, తను దారినపోతూ ఉండగా నీరజ తనను వివాహమాడలేదను ద్వేషముతో రాయి తీసుకొని కొట్టినదనియు తన తల పగిలినదనియు రిపోర్టు ఇచ్చెను.

ఆ సాయంత్రమే నీరజ తలిదండ్రులు ఇంటికివచ్చిరి. జరిగిన సంగతంతయు నీరజ అతి దుఃఖముతో తండ్రికి విన్నవించెను. రాబోవు ప్రమాదమును గుర్తించి వెంకటకృష్ణయ్య చాల భయపడుతూ ఉండెను. ఇంతలోనే పోలీసులు నీరజకొరకు వచ్చిరి. నీరజ తండ్రి తన మంచితనమువలన, ఊరిలోని వారి సహాయమువలన నీరజను జైలుకి పంపకుండా చేయగలిగెను. కాని విచారణ రోజున నీరజకు కోర్టుకి వెళ్లక తప్పదయ్యె.

ఆ రోజు కేసు విచారణరోజు. మోహన్ రావు ఎవరినో నలుగురయిదుగురు సాక్షులను తీసుకొని కోర్టుకి హాజరయ్యెను. నీరజకు సాక్షులు ఎవ్వరూ లేరు. ఆమెకు దైవమే సాక్షి. ఆ రోజున నీరజ వాగ్ధాటికి జడ్జితోసహా ప్లీడర్లందరు అచ్చెరువందిరి. నీరజ స్టేట్ మెంటు వింటూ అందరూ చైతన్య రహితులై పోయిరి. మోహన్ బృందము తెల్లముఖము వేసినది. నీరజ ముందు మోహన్ సరిగా మాట్లాడలేక పోయెను. ఇతర పెద్దలవలన నీరజ కుటుంబ గౌరవము, మోహన్ నడతను తెలిసికొనిరి. ఆ రోజున నీరజ ఇంట్లో ఎవరూ లేకపోవుట నీరజ వాదనను బలపరచెను. ఈ విషయములన్ని తెలిసికొని కోర్టులో కేసు కొట్టివేయబడెను. పైగా ఒక విద్యావంతుడు ఎవరూలేని సమయము చూచి ఒక మానవతిని చెఱచ ప్రయత్నించినందుకు 5 వేల జరిమానా మోహన్ రావుకు విధించి, ఆ 5 వేలు నీరజధైర్య సాహసములకు బహుమతిగా ఇవ్వబడెను. ఆ రోజునే నీరజ భావిజీవితము ఉజ్వలముగునని కోర్టువారందరు తలచిరి.

ఇప్పుడు నీరజ పేరు నలుమూలల మ్రోగెను. ఇదివరలో నీరజ పేరు వినుటకు కూడ పెడచెవిపెట్టిన వారు ఇప్పుడు నీరజను వివాహమాడుటకు ముందుకు వచ్చిరి. కాని ఇప్పుడు నీరజకు వివాహమాడు కోరిక ఏమాత్రము లేదు. ఆమె తన సంఘమును సంస్కరింప నడుముకట్టుకొనెను. తన సమాజములోనున్న కట్నములను పెనుభూతమును రూపుమాప బద్ధకంకణురాలాయెను. తనకు వచ్చిన డబ్బుతో ఇదివరలో S. S. L. C చదివి ఉండుటవలన "ఆమె" త్వరలోనే 'లా' పూర్తిచేయగలిగెను. తన వివాహము చేసిగాని వివాహము చేసికొనను అని పట్టుపట్టిన అన్నకు తన నిశ్చితాభిప్రాయమును దీక్షను విన్నవించి విద్యావతి యగు ఒక కన్యను అన్నకు నిఃశుల్క వివాహము చేసెను.

న్యాయవాది వృత్తిలో ఆమె కొంత సొమ్ము సంపాదించెను. నారీబ్రహ్మచర్యాశ్రమమను ఒక సంస్థను స్థాపించెను. అందులో కొందరు అవివాహిత స్త్రీలను చేర్చుకొనెను. నీరజ ఈ కార్యక్రమమునకు ప్రజలుకూడ తమకు తోచినరీతిన ధన సహాయము ఇతర సహాయములు చేయగల్గిరి. నీరజ ఇప్పుడు తన బృందముతో పరిసర గ్రామములలో నిఃశుల్క వివాహ ప్రచారము చేయ మొదలుపెట్టెను. కట్నములు ఇచ్చి వివాహము చేయ వద్దని, కట్నములు తీసుకొనవద్దని పరిపరి విధముల ఈ బృందము కాలి నడకన వెళ్లి ప్రతిగ్రామములోనూ బోధిస్తూ ఉండేది. ఈ విధముగ నీరజ ఆ యా గ్రామములలో చాల చైతన్యమును తేగల్గెను. సుషుప్తావస్థలోనున్న భారతీయతను ఢంకా బజాయించి మేల్కొలుపగలిగెను. అనేక నిఃశుల్క వివాహములు చేయించెను. ఈ విధముగా నీరజ తన సమాజమును నీతితో అలంకరించ ఉవ్విళ్లూరుచుండెను. ఈ విధముగా నీరజ తన సమాజమునకు అపారసేవ చేయుచుండెను.

మోహన్ నీరజమీద త్రాచు పగపట్టి యుండెను. ఇక ఏవిధముగాను తన వశము గాదని నిరాశ చెందెను. నీరజో, లేక తనో, ఈ లోకములో ఉండవలెగాని ఇద్దరు ఉండుట సంభవము గాదని తలచాడు. ఏదో విధమున తనకసి తీర్చుకొనుటకు సమయము కొరకు వేచియుండెను.

ఒకనాటిరాత్రి నీరజ ఏదో గ్రామమునుండి వస్తూ యుండెను. రాత్రి 8 గంటల సమయము. ఆ దారిన నరసంచారము ఎక్కువ ఉండేది కాదు. ఆ సమయమునే మోహన్ కూడ ఆమె వెంట వస్తూయుండెను. అక్కడ ప్రకృతి సౌందర్యము తప్ప వేరొక నరసంచారములేదు. మోహన్‌కు మంచి అదను దొరకినది. ఇదిగో నాకసి తీర్చుకుంటున్నానని బాకు తీసి నీరజ కంఠములో పొడిచెను. నీరజ హరే రామ, హరే రామ అంటూ నేలకొరగెను.

విద్యావతియు, బ్రహ్మచారిణియు, సంఘ సంస్కరణియునగు శ్రీమతి కుమారి నీరజ ఆత్మకు శాంతి చేకూరుగాక!

సూర్యదేవర అన్నపూర్ణాదేవి



మెరక భూముల్లో వరి పంట

ఇ. పెట్రోవ్

సోవియట్ దేశంలో వరిపంట మధ్య ఆసియా రిపబ్లిక్కులలోనూ, కజల్‌స్తాన్‌లోనూ, ఉత్తర కాకసస్‌లోనూ, క్యూబన్ నది దిగువభాగం వద్దనూ, దూర ప్రాచ్యంలోనూ యింకా అనేక జిల్లాలలోనూ పండింప బడుతూంది.

సాధారణంగా భూమికి నీరు ఎక్కువగా పెట్టి వరి పంట పండింప బడుతుందని అందరికీ తెలిసిన విషయమే. మొక్కలు పుట్టిన దగ్గరనుంచి పంట పరువుకొచ్చేవరకూ చేలను 15 నుండి 25 సెంటీమీటర్ల లోతు నీటిలో వుంచుతారు; యీ నీరు కలుపు పెరగకుండా చేలను కాపాడుతుంది. నీటి వసతులవల్ల వరిపంట హెక్టరు వక్కంటికీ గోధుమ కంటె 20 నుండి 30 సెంట్నర్లు ఎక్కువగా పండుతుంది. సోవియట్ దేశంలో పురోగామి కర్షకులు హెక్టరుకి 145 సెంట్నర్ల వరకూ పండిస్తున్నారు.

వరిపండే ప్రతి హెక్టరుకూ, ప్రతి కాలంలోనూ 15,000 నుండి 30,000 ఘన మీటర్ల నీరు అవసరమవుతూంది. అయితే అన్ని ప్రాంతాలకూ కావలసినంత నీటి సదుపాయంలేదు. ఇంతే కాకుండా వరి చేలకు నీటివసతులు నిర్మించడానికి సాధారణ ఇరిగేషన్ కాలువలను నిర్మించడం కంటె ఎక్కువ ఖర్చు, ఎక్కువ కాలమూ అవుతుంది. కాబట్టి వరి పంట అభివృద్ధి జరగడం చాల కష్టమైంది.

సోవియట్ వ్యవసాయ శాస్త్రజ్ఞులు, మొక్కలు పెంచే వారూ పొలాలకు నీరు లేకుండా వరిపండించే విషయం మీద చాలకాలమై కృషి చేస్తున్నారు. ఇటీవల కొన్ని కొత్త రకాల వరి కనిపెట్టడమైంది; యీ వరికి నీరు ఎక్కువగా అవసరంలేకపోవడమే కాకుండా హానికరం కూడాను. అభివృద్ధి పొందిన మిచురిన్ జీవశాస్త్ర ఆధారంతో సోవియట్ వ్యవసాయ శాస్త్రజ్ఞులు గోధుమ, పత్తి, అన్ని ఋతువులలో పండే గడ్డి పంటలలాగే, అప్పుడప్పుడు నీరు పెట్టడంతో పండే వరి రకాలు సృష్టించేరు. రాస్తోవ్ ప్రాంతంలో కొంతమంది అసిస్టెంట్లతో కలిసి పని చేస్తున్న వ్యవసాయ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ పి. ఏ. విటీ విలువైన వరి రకాలు కనిపెట్టేడు. అప్పుడప్పుడు నీరు పెట్టడంతో వరి పండించే పద్ధతులను కనిపెట్టడంలో నొవొచెర్కాస్క్ హైడ్రో ఇంజినీరింగ్ మీలియొరేషన్ పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు చాల చొరవ, పట్టుదల చూపించేరు. ఇక్కడ ప్రొఫెసర్ బి. ఏ. షుమకోవ్ నాయకత్వాన అప్పుడప్పుడు నీరు పెట్టడంతో వరి పండించే శాస్త్రీయ పద్ధతుల మీద అనేక సంవత్సరాలు కృషి జరిగింది. సోవియట్ దేశంలోని వివిధ ప్రాంతాలలో కొత్త వరి రకాలు విరివిగా ప్రవేశ పెట్టడానికి పరిశోధనలు జరిగాయి. ఈ విషయమై అఖిల యూనియన్ వరి కేంద్రమూ, అఖిల యూనియన్, యుక్రేనియన్ హైడ్రో ఇంజినీరింగ్ అండ్ మీలియొరేషన్ సంస్థలూ కూడా కృషిచేస్తున్నాయి.

సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన కొత్తరకాల వరికి, నీటివసతుల కింద పండే గోధుమకంటె కొంచెం ఎక్కువ వేడిమి నీరు అవసరం. యీ కొత్తరకాలు పెరగడానికి మామూలు వరి పెరగడానికి పట్టేకాలం కంటె 25 నుండి 30 రోజులు తక్కువ పడుతుంది; వాటిని ఎటువంటి భూమిమీదనైనా పండించవచ్చును. పొలాలు మామూలుగా, కొంచెం వొకవేపు పల్లంగా వుంటే చాలు. పొడి భూముల్లో పండే యీ కొత్తరకం వరి వల్ల, నీటివసతులు కల్పించడం, సాగు చెయ్యడం సులభతరమవడమే కాకుండా దానిని ఉత్తర ప్రాంతాలలో పండించడానికి కూడా అవకాశం కలుగుతూంది. యురల్, ఒరోనెజ్, సరటోవ్, క్యూబిషేవ్, సోవియట్ యూరోపియన్ భాగపు మధ్యప్రాంతం,—వీటిలో యీ వరి పండించ

డానికి జరిగిన పరిశోధనలు విజయవంతమైనాయి. ఓల్గా, డాన్, నీపర్ నదుల మూలంగా కొత్తపంట కాలువలు నిర్మింప బడుతూన్న జిల్లాలలోనూ, మధ్య నల్లమట్టి ప్రాంతంలోని నీటి వసతులుగల భూముల లోనూ వరి పండింప బడుతూంది. గట్ల మధ్య నీరు పెట్టి యీ వరిపంట పండిస్తారు; మొక్కలు పెరిగే కాలంలో నీరు 8 నుండి 10 సార్ల కంటె ఎక్కువ పెట్టక్కరలేదు. ఈ కొత్తవరి యొక్క వేళ్లు బాగా 60.70 సెంటీమీటర్ల (సుమారు 30-35 అంగుళాల కంటె తక్కువ) లోతుకు దిగి వుంటాయి కాబట్టి యీ పంటకు బాగా బురద మట్టి అనవసరం; కాబట్టి హెక్టరు వక్కంటికీ ఒకసారికి 500 నుండి 600 ఘనమీటర్ల నీరు పెడితే చాలు; చేలు పెరిగే కాల మంతటికీ 4000 నుండి 5000 ఘన మీటర్ల నీరు పెట్టాలి. విత్తనాలనుండి పుట్టే మొలకలకు నీరు సమకూర్చడానికే, పొలాల్లో ముందరగానే కొంత నీరు నిలవ చెయ్యడానికీ వసంత ఋతువు ప్రారంభం లోగాని చివరనగాని (దక్షిణాన్న) చెమ్మకోసం నీరు పెట్టడం జరుగుతూంది. దీనివల్ల చేలు పెరిగే కాలంలో ఎక్కువసార్లు నీరు పెట్టనక్కరలేదు; కాబట్టి యీ పంటకు నీటి వాడుక బాగా తగ్గి పోతుంది.

అప్పుడప్పుడు నీరు పెట్టగా పండే వరి హెక్టరు వక్కంటికీ చాల ఎక్కువ పంట పండుతుంది. అనేక సమిష్టి క్షేత్రాలూ, పరిశోధనా సంస్థలూ చేసిన పరిశోధనలు మొదటి ఏడాదిలోనే హెక్టరు వక్కంటికీ 40 నుండి 45 సెంట్నర్ల పంట పండించ వచ్చునని తెలియజేస్తున్నాయి.

కమ్యూనిజం సాధనకై సాగే బ్రహ్మాండమైన ప్రాజెక్టులు గోధుమ, పత్తి, పంచదారదుంప తదితర పంటలను అధికం చెయ్యడంతో బాటు, ఏడాదికి 30,000,000 పూడ్లకు పైగా వరిపంట అదనంగా పండించడానికి అవకాశమిస్తున్నాయి. ఈ పంటలో చాల భాగం యీ కొత్తరకం వరి మూలంగా లభిస్తుంది. 1952 లో వరి యిటీవల నీటి వసతులు లభించిన రాస్తోవ్ ప్రాంతంలో పండింపబడుతూంది. ఈ ప్రాంతానికి, కమ్యూనిజం ప్రాజెక్టులలో మొట్ట మొదట పని ప్రారంభించిన ఓల్గా డాన్ నుండి నీరు లభిస్తుంది.

'టాస్' నుండి

అరుణ:- పుస్తకాలను తన్నితే చదువు రాదురా!

రామం:- ప్యాసయితే చాలన్నావుగా! చదువెందుకింక.

◆ ◆

తండ్రి:- బాబూ! చెట్టుమీద చిలక—పూర్తిచెయ్యరా!

బాబూ - చెట్టుమీదచిలక ఆడాష్‌లో మాష్టారి పిలక అంటేబాగుంటుంది నాన్నా!

'కుమారి'

యశోధర

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

బుద్ధదేవునికి వేణువనప్రాంతము ప్రియ విహారభూమి. వేణువనము చాలా అంద మైనది. [illegible], వెన్నెలలు, [illegible] మైన ప్రాంతమైనాను, [illegible] [illegible] నిండివున్నది.

పక్షుల కిలకిలారావాలతో ఆనందభూమి [illegible] చేస్తుంది. ఎప్పుడు చూచినా




[illegible] చిత్రం

ప్రకృతి ప్రశాంతంగా వర్ధిల్లుతూంది. బుద్ధ దేవుడు ప్రకృతి మాత [illegible] [illegible] వున్నాడు. అనాటినుండి ఆశ్రమమే సాధనభూమిగా స్వీకరించాడు. బుద్ధదేవుడు సంసార పరిత్యాగియైనను ప్రియ పత్నియగు యశోధరను మరువలేదు. వృద్ధుడగు తండ్రి [illegible] విస్మరించలేదు.

బుద్ధభగవానునికి పూర్వాశ్రమ వృత్తాంత ములు జ్ఞప్తికి వచ్చాయి. ఆనాడు తాను యశోధరా [illegible] [illegible], బంగారు [illegible] [illegible] నిద్రిస్తూంది భార్య. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గమనించ [illegible] పోయింది. తాను ఇల్లు విడచుట [illegible] [illegible] నిద్రించునా! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పసివాడు రాహులుడు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎలాగైనా [illegible] [illegible] [illegible] [illegible] లోకానికి [illegible] [illegible], యశో ధర [illegible] [illegible] [illegible] [illegible] బుద్ధదేవునికి [illegible]. తన మనస్సును బోధించి, ఆమెకు శాంతిని ప్రసాదించాలనుకొన్నాడు.

గ్రామ [illegible], [illegible] ప్రాంతీయులు, [illegible], [illegible], [illegible] బుద్ధుని దర్శించుటకు వచ్చువారు. బుద్ధ దేవుని బోధనలను వినుటకు ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చేవారు. బుద్ధుని ప్రశాంత వదన ప్రసన్నతయే వారికి [illegible]

నందం. ఆతని కరుణార్ద్రి నేత్రములే వారికి హృదయా నందం. ఆ మహనీయుని బోధనలే వారికి మోక్షానందం. బుద్ధభగవానుడు తన మతమును నలుదిక్కులా వెదజల్లాడు. దేశదేశాలాతని బోధనలను విన్నవి. ఆదేశ వాసులందలి మహత్తర ప్రేమకు ముగ్ధులయ్యారు. పసిడి రథంలో మన భారతమాత తను విశ్వవీధులవెంట వూరేగించాడా మహనీయుడు. శాక్య మహర్షి తన శిష్య బృందంతో మతాన్ని ప్రజల కందించడానికి బయలు దేరాడు. ఆతని హృదయంలో తన సతిని చూడాలని తలంపు కలిగింది. అనుచర సహితంగా ఆయన కపిలవస్తు నగ రానికి వచ్చాడు.



'దాసి' చిత్రంలో రామారావు, కనకం.

కపిలవస్తునగరంలో, రాజాంతఃపురంలో యువరాణి యశోధర పతినిర్గమనాంతరం గుండెలు పగిలేటట్లు విలపించింది కాని, ఆమె అంతరాత్మ, "నీభర్త లోకకల్యాణం కోసం పాటు పడుతున్నాడు. దుఃఖింపకు. అతనివలెనే నీవూ పాటుపడు" అని బోధించింది. పత్యనురాగయగు యశోధర రాజాతఃపురమునుండియే వేణువన పర్ణకుటీరాల్లోకితన జీవితసాభాగ్యాం వెతుక్కుంటూ కాలం గడపుతున్నది. అంతఃపురంలో వున్న మాటేగాని యశోధర తన భర్తవలెనే అలంకార రహితమై సామాన్య జీవితాన్ని గడుపుతూన్నది.

కపిలవస్తునగరంలో బుద్ధమహర్షి రాక ఆనందాన్ని కలుగజేసింది. రాజబంధువులు, మిత్రులు, సహాధ్యాయులు, గురువులు అతనికి స్వాగతమిచ్చారు. ఆమహా నగరమందలి స్త్రీపురుషులందరూ అతనిని దర్శించారు. ఒక్కతె...... ఒక్కతె మాత్రమాతని కడకు రాలేదు. ఆమెయే యశోధర. ఒక శుభదినమున తనపతి తన కడకు వచ్చునని ఆమెకు తెలుసు. ఒకనిర్ణీత దినాన బుద్ధుడు యశోధర మందిరానికి

వెళ్లాడు. భర్తరాకకై వేచివుంది యశోధర తన్మయురాలై తన స్వామికి నమస్క-రించెను. ఆమె సామాన్యురాలవలె నిలబడిన లేదు. బుద్ధుడు విస్మయ చకితుడై తన పత్ని నవలోకించెను. నిరాడంబర వేషము, సామాన్య జీవితాన్ని గడుపుతూ తన రాక కోసం వేచివున్న యశోధర సౌమ్యమూర్తికి ఆశ్చర్యాశ్చర్యాలు పొంది "సాధ్వీ! నిన్ను సామాన్య వనితగా ఎంచాను. తండ్రిని, భార్యను దుఃఖాల పాలుచేసాను. సిద్ధిని పొందాను. కాని, నీవు నాకుమల్లే సేవలు చేస్తూ, అంతః పురంలోనే నివసిస్తూ ప్రజానురాగాన్ని చూరగొన్నావు. నిన్ను నిర్దయగా విడచి వెళ్లిన పతికి పవిత్ర మూర్తితో స్వాగతమిచ్చిన నీవు లోకాతీత వ్యక్తివి" అంటూ యశోధరను మతాన్ని బోధించాడు.


యశోధర రాహుల కుమారుని బుద్ధ భగవానుని ముందర నిడచెను. బుద్ధదేవుడు తన పుత్రుని కౌగిలించుకొని వాత్సల్యపూర్ణహృదయముతో శ్రేష్ఠతమమగు పుత్ర గాత్ర పరిష్వంగ సుఖము నాతడు పొందెను. యశోధర చిరకాలానికి తన స్వామిని చూచెను. వృద్ధుడగు శుద్ధోధనుడున్ను, కుమారుని ప్రేమవదనము చూచి ఆనందాన్ని పొందెను. మహాత్ముని చారిత్రాంశ రహస్యాలు. అవి అల్పులకు మనసుకు గోచరించవు. తర్వాత బుద్ధమున్ని, బోధప్రచారముకై, తన పరివార నెలవు తీసుకొని మరలిపోయాడు.



శ్రీ రాజరాజేశ్వరీ ఫిలింకంపెనీ వారి
'నశక్తి' లో

హిందీ మన రాష్ట్రభాష

సంస్కృతము మనకు రాష్ట్రభాషగా ఉండు టన్నచో యింతకంటె మనకు ఘనత [illegible] మనకు [illegible] మాట. పూర్వమెప్పుడో సంస్కృతము అభివృద్ధిచెందియున్నది కాబట్టి ఇప్పుడు కూడా అది అభివృద్ధిచెంది రాజభాష కాగలదను కొనరాదు. హిందీకి దేశములోని మిగతా భాషల కంటె సంస్కృతము మెరుగైనది కాదు. పైగా చాలా తేలికగా చాలా మంది అభ్యసించుదురు. 1951లో ప్రపంచ జనాభా మొత్తము 234 41,25,000. అందరు గాను హిందీ మాతృభాషగా మాట్లాడువారు 713 కోట్లు, తెలుగు 2½ కోట్లు, సంస్కృతము అసలు లెక్కకే రాదు. ప్రపంచంలోనే సంస్కృతము కంటె హిందీ త్వరగా నేర్చుకొను శక్తియున్నది. దేశ భాషలందు హిందీ చాలా సులభమైనది. హిందీకి ప్రోత్సాహమిచ్చుటకై మద్రాసు ఆ భాషీయులకు ఎన్నటికీ అధికారము లభించదు. స్వాతంత్ర్య [illegible] సంస్కృతమును రాజభాషగా ఎన్నటికీ అంగీకరించరు. ఇండియాలో ఎన్నికకాబడిన 75% హిందీ కావలెనని కోరుకుంటారు. మనభారతీయ ప్రభుత్వము వారు [illegible] హిందీయులకు [illegible] వారిని అభినందించుట తప్పదు. ఒకటి రెండు అపోహలు తొలగిపోగానే ఆంధ్రరాష్ట్రము [illegible]. గతసంవత్సరములో శ్రీ [illegible] కామేశ్వరరావుగారు "[illegible] తమ భాషహిందీ కాబట్టి దానినిమనకు రాజభాషగా ఎన్నుకోవాలి అని అన్నారు. శ్రీ కామేశ్వరరావుగారి వాదన అసెంబ్లీలో ప్రతిపక్షసభ్యుల వాదనలాగుంది. శ్రీ రావుగారికి ప్రజల అభీష్టమేమిటి తనభాషగానే ప్రాముఖ్యము. అయితే ఆంధ్రరాష్ట్రమునకు ప్రజల అభీష్టమున్నదిగదా, మరి దాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించవచ్చు. దానికి కొన్ని కారణాలు, [illegible] ప్రాంతాలుగా విడిపోవలసివచ్చినది. సోదరసోదరీమణులందరూ హిందీని చదివి సాహిత్య [illegible] కొనవలెనని కోరుచున్నాను. హిందీకి [illegible] తెలుగును తప్ప మరేమీ ఇతర భాషలను నేను నేర్చుకోలేనని నా అభిప్రాయము. కొందరు సంస్కృతము చదువవలెనని కోరు చున్నారు. చదువుకొని విజ్ఞానము గడించుటకు ఏ భాష అయినా ఒకటే. కాని రాజభాషగా హిందీ ఉండుటకు నా [illegible] ప్రజలు ఇష్టపడుతున్నారు. కాబట్టి రాజభాషగా హిందీని పురస్కరించి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయండి.




రాజ్యం పిక్చర్స్ వారి 'దాసి' లో
లక్ష్మీరాజ్యం, శాంతకుమారి.

మా ప్రాంతీయ నాటకాలలో హిందీని చేర్చండి. ఆంధ్రదేశంలో హిందీకి ఆదరణ ఎక్కువగా ఉన్నదని నిరూపించండి. ఇంకా అధికంగా పాఠశాలలలో హిందీని బోధించండి. మన రాష్ట్రభాష "హిందీ"

ఈ శీర్షిక ద్వారా తెలుగు సోదర, సోదరీమణులకు [illegible] ఈ సందేశాన్ని "కృష్ణా పత్రిక" అందచేయుటకు అవకాశమిచ్చిన వారికి నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఆర్. సుమనోహరి





బంగాళా దుంపల పులుసు

కాలువీశె బంగాళా దుంపలను నీటిలో నానవేయండి. ఒక్కొక్కగడ్డనూ, పై పొట్టుపొయ్యేలా రుద్ది, గుండ్రగా బిళ్లలుగా తరుక్కోండి. పావుపచ్చిమిరపకాయలూ, అరశేరు వుల్లిపాయలూ సన్నగా ముక్కలుగా తరగండి. కొంచెం కొత్తిమేర, వుద్దిపప్పూ, శెనగపప్పూ, తరిగిన ఎర్రగడ్డలు, పచ్చిమిరపకాయలు వీటిని అర్ధశేరు నెయ్యిలో తిగరమాత వేయండి. బాగా వేగినతరువాత, వుర్లగడ్డముక్కలు వేసి, బాగా కలిసేలా వేయించి, ఒక గ్లాసుడు నీరుపోయండి. దీనికి మంట తక్కువగావుండాలి. కుంపటిమీద వేస్తే మరీ మంచిది. రెండుతులాల ధనియాలూ, ఒకచిప్ప ఎండుకొబ్బరి, రెండు తులాల గసగసాలను మెత్తగా రుబ్బుకోండి. బాగుగా వుడికినతర్వాత, రెండు నిమ్మపండ్లనుపిండి, యీ రుబ్బినమసాలను వేసి, బాగా మరగకాగనివ్వండి. నిమ్మపండులేకుంటే, చింతపండు కొద్దిగా నయినా వేయచ్చు. తగినంతవుప్పువేసి దించుకోండి. బేడలులేకుండా యీవిధంగా ఓపూట వండుకోవచ్చు. యీపులుసు తినడానికి చాలా రుచిగా వుంటుంది.


బియ్యపు రొట్టెలు.

ఒకపడి బియ్యపుపిండిని తీసుకొని, పొయ్యిమీద కొద్దిగా తగినంత నీరుపోసి, తగినంతవుప్పు వేసి, బాగుగా కాగినతరువాత, యీపిండినిపోసి బాగా కలపండి. పిండి బాగుగావుడికిన తరువాత తీసి ఆరబెట్టండి. తరువాత ఆ పిండిని చిన్న గోలీలుగాచేసుకొని, గోధుమరొట్టెల్లాగా పీటమీద వత్తుకుని, పెనంమీద, నూనెవేసి కాల్చండి. ఈ రొట్టెలు చాలా మృదువుగానూ, రుచిగానూ వుంటవి. కావలస్తే కాస్త చెట్నీ వేసుకుతింటేపోతుంది. శరీరానిక్కూడా ఆరోగ్యమైంది. బియ్యపుపిండిలేకుంటే, సజ్జ, రాగి, జొన్న, పిండ్లతోకూడా యిదేవిధంగా చేయొచ్చు.

కోడిబిళ్లలు.

ఒక పడి బియ్యపు పిండిని తీసుకొని, తగినంత వుప్పు, జీలకర్ర వేసుకోండి. పావు పచ్చిమిరపకాయలు, యింగువ, రెండు టెంకాయల పచ్చికొబ్బరి, బాగుగా రుబ్బుకొని, యీ పిండిలో వేసికొని కలపండి. కాస్త నూవులుకూడావేస్తే మరీ రుచిగా వుంటుంది. తర్వాత యీపిండిని, చిన్న చిన్న బిళ్లలుగా, చక్కిలములవలె ఒకచుట్టు చుట్టి, బాణలిలో నూనెవేసి కాల్చండి. యివి తినడానికి చాలారుచిగా వుంటాయి.

అల్లూరి సోదరి



శ్రీధర

శ్రీ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రి

ప్రతి మానవుడి జీవితంలోనూ మరపురాని మధుర ఘట్టాలూ, విషాద పూరిత ఘట్టాలు వస్తూంటాయి. కాని ఎవరూ వాటిని గురించి ఎక్కువగా ఆలోచించరు. హృదయంగమయ్యే జీవిత ఘట్టాలను మరచి పోతుంటారుగూడా! ప్రతిమనుజుడు తన జీవితచరిత్రను తిరగవేసిచూస్తే ఒకొక్కొక్కప్పుడు తనకే మహాశ్చర్యాన్ని కలిగించే సన్నివేశాలుంటాయి. అలా అని ప్రతిజీవి చరిత్రను తెలుసుకోవాలంటే కొన్ని మహాయుగాలుపడుతుంది. పుట్టినదగ్గర్నుంచి గిట్టేవరకూ బాలయౌవన ప్రౌఢ వృద్ధాప్య దశలలో ఎన్నో చిత్ర విచిత్ర సన్నివేశాలుంటాయి. జీవితంలో కల్గిన మధుర సన్నివేశాలను, అనుభవాలను ఏజీవి గూడా మరచిపోవాలని వాంఛించడు; మరచి పోలేడు. జీవించి వున్నంతకాలం వాటిని మననం చేస్తుంటాడు. కాని ఒకానొకప్పుడు దుఃఖసముద్రంలో మునిగి పొందిన ఆవేదన, విచారము, మనోవైకల్యము, చిత్త విభ్రమణ నిగూఢంగా నిరాకారంగా సమసి పోవాలని తలుస్తాడో, వాటిని గురించి ఏమీ వినదలచడు, వినలేడు. సుఖంలోవుండే మాధుర్యాన్ని చవిచూచి దుఃఖంలో వుండే విషాదాన్ని అనుభవించాలని ఏజీవి కోరుతుంది. కష్టసుఖాలు కావడికుండల వంటివైనా మానవుడు సుఖాన్ని పొందినపుడు తనకు గల్గిన కష్టాన్నంతటినీ తృణప్రాయంగా చూస్తాడో, పిల్లలు పోరి పోరి గోలచేసి చివరకు తాను కోరింది పొందగ్గల్గినపుడు ఆగమంతా మరచి ఎలాబుద్ధిమంతుల్లాగా తయారౌతారో అలాగే జీవితంలో గూడా కించిత్ సౌఖ్యం గల్గినపుడు ఆ అనుభవాన్ని వేయిరెట్లధికంచేసి వ్యక్తపరుప జూస్తాడు మానవుడు. కాని అదేవిషాద సంఘటన అయితే మనసులో పొడసూపకముందే అణగద్రొక్క ప్రయత్నిస్తాడు. సుఖానికి దుఃఖానికి గల తారతమ్యాన్ని నిర్ణయించలేక పోవటం ఆశ్చర్య పడవలసిన విషయం గాదు. సుఖం గల్గినప్పుడు కొండెక్కినా, దుఃఖంలో అడుగంటినా జీవితనౌక తన గమ్యస్థానాన్ని చేరేందుకు ప్రయత్నిస్తూనే వుంటుంది. కాలప్రవాహాని కెదురీదటం అశక్యం, అవివేకం కావచ్చు. కాని కొందరెదురీదక తప్పనిసరౌతుంది. తుదకు జయము పొందేది కాలమే కాని మానవుడు మాత్రం కాదు. యిలా కాలం ఎంతమందిని తన గర్భకుహరంలో దాచి వుంచిందో తెలియదు.

అత్తుంగతరంగ పంక్తిసంకలితమైన ఉప్పుసముద్రాలలో గూడా ధగ ధగ మెరిసే ధనరాసులున్నాయి. ఎన్నో రత్నాలను, మణులను తనలో లీనంచేసుకొనుంది. వాటిని బయటికితెచ్చి ప్రకాశవంతంగా చేయగల ధైర్య సాహసులకే అది కానుకగా అర్పిస్తుంది. రత్నగర్భ ఒక్క సముద్రమే కాదు, భూమి, కాలము దీనితో జత చేయబడ్డవే. భూమిని పలికిస్తే అమృతం చిలికిస్తుంది. అలాగే కాలం గూడా మహాపురుషులను తనలో లీనం చేసుకుంటూ అలాంటి వారిని ప్రసవిస్తూంటుంది. ఆ మణిని, రత్నాన్ని వెదకి సానబట్టి తేజోవంతంగా చేయాలి. అందువల్లనే ఇతరులలోకన్న మహాపురుషుల జీవితాలలో మహత్తరమైన ఘట్టాలు ఎక్కువగా కనిపిస్తాయి. వాటిని విస్తృతంచేసి అవగాహన చేసుకొన్నప్పుడే జీవితం సఫలమౌతుంది. ఆశలీడేరుతాయి.

ఒకజీవితానికి మరొక జీవితానికి సంబంధం వుండదు. భిన్న భిన్న వ్యక్తులు వివిధ వ్యాపారాల ద్వారా వివిధములైన చిత్తవృత్తులను కలిగివుంటారు.

చిత్తవృత్తిని బట్టి జీవితం నడక సాగుతుంది. వాటి ప్రవృత్తివల్లే పలురకాలైన అనుభవాలు కలుగుతాయి. లోకం ఒకరిసౌఖ్యాన్ని చూచి ఆనందిస్తుంది. ఒకరిని చూచి యీర్ష్య పడుతుంది. ఒకరి దుఃఖానికి సానుభూతి తెలుపుతుంది. ఒకరిని యీసడిస్తుంది. ఇదంతా మనుష్యుని నడవడిలో లీనమై యుంటుంది. దుఃఖం సానుభూతికి నిలయం! సౌఖ్యం యీర్ష్యకు నిలయం! యీ రెండింటి మధ్య అగాధం. ప్రతి జీవిలో యీ రెండూ మిళితమై యుంటాయి. వాటిని జీవితాలకు అన్వర్తింప జేసుకుండే విధానాలలో తేడావుంది. ఒక్కొక్క జీవితం ఒక్కొక్క ఆదర్శ అనుభవాల మీద నడుస్తుంటుంది. కొన్ని దరీదాపూ లేక గుట్టలు, మిట్టలు, ఎత్తు పల్లాలు పడుతూ పోతుంటాయి. కొన్ని రెంటిని సమం చేసుకుని సమ ప్రదేశంలో నడక సాగిస్తాయి. సృష్టిలోని సకల చరాచరుల రూపభావనలు నిర్ణయించబడుతాయి. దానిని బట్టే జీవితం జరిగి పోతుంటుంది!

కొండమీద నుండి చెంగు చెంగున దూకుతూన్న పిల్ల కాలువలను చూస్తూ, కేరింతలు కొడుతూ నిర్జనమైన ఆకొండల మధ్య నిర్భీతితో విహరిస్తున్నాము. కొండలమధ్య మొలచిన చెట్లు గుమ్మటంగావుండి అదోరకమైన వింత ప్రకృతిని తెలియజేస్తున్నాయి. సువాసనా భరితమైన పూవులను తల్లులనుండి వేరు చేస్తూ, మకరందాన్నాస్వాదించటానికి వచ్చిన తుమ్మెదల ఝుంకారాల నాలకిస్తూ, వాటిని పట్టుకో బోయి పరుగెత్తి రాళ్లుతగిలి క్రింద పడుతూ లేచి సంతోషంతో నవ్వుతూ పోతున్నాడు యశోధరుడు! అతని చిలిపి చేష్టలకు కోపోద్దీపితుడైనట్లుగా సూర్యుడు పశ్చిమ దిక్కున ఎఱ్ఱగా పొడసూపాడు. యశోధర్ తన ఆనందంలో నిమగ్నుడై వున్నాడు. ప్రకృతి దృశ్యాలను తిలకిస్తూ పలురకాల ఆలోచనలకులోనై తిరుగుతున్నాను నేను. ఇలా ఎంతకాలం గడిచిందో తెలియదు. చీకటి నలుదెసల వ్యాపించే దాకా నాకు స్మృతిలేదు. ఆ కారు చీకటిలో ఏదీ కనబడక పోవటంచేత నిరుత్సాహుడై యశోధరుడు దగ్గరకుజేరాడు. ఇద్దరం కాసేపు మౌనం వహించాం!

యశోధర్ అన్నాడు. 'మనమివ్వాళ యింటికెళ్లపోతామో!' నని నాకు భయమేసింది. ఇంటిదగ్గర చేసిన గోల, చెప్పకుండా పరుగెత్తుకురావటం, చిన్న పిల్లల్ని కొట్టడం! చీకట్లో కొండ దిగిపోవటానికి శక్యం కాకుండావుంది.

'యశోధర్! యీరోజు కొండదిగి పోగలమా! అన్నం నీళ్లూ లేకుండా యిక్కడే పడుండాలేమో!' అన్నాను.

'ఏదైతే అదయింది, వెన్నెల వచ్చిందాకా వుండి తర్వాత దిగుదాం!' అన్నాడు యశో!

ఆరోజు సప్తమి, కృష్ణపక్షం కావటం వల్ల 14 ఘడియలకుగాని చంద్రోదయం కాదు. సరే అని అక్కడే కూర్చున్నాం.

అప్పటి మనోప్రవృత్తి ఎలావుంటుందో ఊహించి యిప్పుడు వ్రాయాలంటే కల్పనగా కనిపిస్తుంది. భీతితో కూడుకున్న మాలేత మనస్సులకు యితర వ్యాపారాలతో ఏం సంబంధం వుంటుంది? సహజంగా ధైర్యంగల యశోధర్ నాదీనావస్థ చూచి జాలిపడ్డాడు. అందరినీ హతమార్చి ఉద్భవించాను. బంధువుల ఆదరణ వల్ల బ్రతుకుతున్నాను. ఎవరేమంటారో అనేభయంతప్ప యితరమైంది ఏమీ లేదు. వాళ్లు నన్ను వెళ్లగొడితే నాగతి ఏమయ్యేదీ! ఊహించుకో లేకపోయేవాడిని. యశోధర్ నాకన్న మూడేండ్లు పెద్దయినా చూపులకు నామాదిరిగానే వుంటాడు. అతని పుట్టు పూర్వోత్తరాలు తెలియక పోయినా అతనితో ఎడతెగని స్నేహం ఏర్పడింది.

ఒకరోజు పాఠశాలలో పంతులు ప్రశ్నలు వేస్తున్నాడు, కాని యశోధరు మాత్రం నిలబడి వూరుకున్నాడు. వెంటనే అతని వీపుమీద నాలుగు పేము దెబ్బలు దబ దబ మని పడినై. పిల్లలందరూ గేలి చేశారు. అతను తలవంచుకున్నాడు. యశో పిల్లలందరిలోకి మంచి బలం, ధైర్యంగలవాడు. ఆటల్లో అందెవేసిన చెయ్యి. చదువులో మాత్రం పూజ్యం. సహజంగా ఆటల్లో ఆకతాయిగా తిరిగేవాడికి చదు

వులేమబ్బుతాయి. అప్పుడతని స్థితి చూచేటప్పటికి గేలిసేయటానికి బదులు నాకు చాల జాలికలిగింది. ఆ దెబ్బలు నేను భరిస్తున్నట్లనిపించింది. అతడందరి వైపూ దీనదృక్కులతో చూచాడు. ఆటల్లో తన నన్ని విధాల గౌరవించేవాళ్లే తన్ను యిప్పుడు గేలి చేయటం వల్ల అతనికి భరింపరాని దుఃఖం వచ్చింది. నా కరుణారస దృక్కుల నతనివైపు ప్రసరించాను. అశ్రుపూరితమైన అతని కన్నులు నన్నా సమయంలో జాలిగా వేడుకున్నట్లనిపించింది. నాకు చెప్పలేనంత ప్రేమ వెల్లివిరిసిందతనిమీద! దానిని ప్రేమ అనాలో దయ, జాలి, కరుణ అనాలో స్నేహభావమనాలో నాకు తెలియదు. బడివదిలిం తర్వాత నేనతని దగ్గరకు వెళ్లాను. అతను నావైపు జాలిగా చూచి తల దించుకున్నాడు. నేనాతని బుజం మీద స్నేహపూర్వకంగా చేయివేసి ఊరి బయటికి తీసుకు వెళ్లాను. ఊరు నానుకొని ప్రవహించే కాలవగట్టు యిసుకతిన్నెల మీద కూర్చున్నాము. అతని చిత్తక్షోభ ఉపశమింప జేయటానికి మలయపవనుడు పరుగెత్తుకొస్తూ మమ్మల్ని సమీపించాడు. నేనాతని కేవేవో మాటలు చెప్పి ఉత్సాహం గల్గించాను. ఎన్నో కథలు చెప్పుకున్నాం. అతడు ఆ ఆనందంలో తన దుఃఖాన్ని విచారాన్ని మరచిపోయాడు. విచారాల్లో, దుఃఖాల్లో ప్రాణస్నేహితులు అవసరమని నాకప్పుడే తెలిసింది. స్నేహితులుగాని, వినోద విన్యాసాలుగాని లేకపోతే దు:ఖితుల పరిస్థితి ఏలా వుంటుందో ఊహించుకున్నాను. దుఃఖాన్ని అనునయింపజేయటానికి, దుఃఖసాగరాన్ని దాటడానికి ప్రాణస్నేహితుడనే నొక ముఖ్య అవసరమని గ్రహించాను. ఆనాడు చంద్రుడుదయించి, అస్తమించే దాక ఆనదీగట్టునే ఆనందంగా గడిపాము. మాయిద్దరి మనసులు పాశబద్ధమైనాయి. గాఢ స్నేహం మనుష్యులనెంతో దగ్గరికి జేరుస్తుంది. అప్పటినుండి ఒకరిని విడిచి మరొకరం వుండలేక పోయ్యేవాళ్లం. క్రమంగా మాతనువులు భేదం తప్ప ప్రాణాలొకటైనాయి. బీదవారికి బీదవారిపైన కరుణవుంటుంది, కాని ధనికులకు బీదవారిపైనకరుణ సామాన్యంగావుండదు. యశోధరు బీదవాడని తెలుసు. అతనికి సవతితల్లి ఒకామె మాత్రం వుంది. అతనికి ఆమె చదువు చెప్పిస్తూ పోషిస్తున్నది. ఆమె కెవ్వరూ లేకపోవటం వల్ల యశోధరునే ప్రాణంగా పెంచుతున్నది. నేను ప్రతిరోజూ బడికిపోయేటప్పుడు యశోధరును పిలుచుకుపోతుండేవాడిని. అప్పుడప్పుడు వాళ్లింట్లో కూర్చొని ఏదోమాటాడేవాడిని. అక్కడే ఆడుకుండే వాళ్లము. యశోధర్ తల్లిపేరు అభయ. ఆమెగూడా నన్ను తనకుమారునిలాగా ఆదరించేది. అందువల్ల ఆమె దగ్గరగూడా చనువు ఎక్కువ దొరకింది. అప్పటినుంచి యశోధర్ నేనూ ప్రతిరోజూ బడివదలంగానే కబుర్లు చెప్పుకుంటూ, తోటలంట, ఊరిబయట, యిసుక తిన్నెలమీద, కొండగుట్టలమీద తిరుగుతుండేవాళ్లము. యితరులు మమ్మల్ని అన్నాదమ్ములనుకునేవాళ్లు. నిజంగా నేనప్పుడప్పుడూ యశోధరును 'అన్నా' అని పిలిచేవాడిని. యీపిలుపువిని అభయ ఎంతో సంతోషపడేది. అప్పుడప్పుడు ప్రేమతో ముద్దుగొనేది. నాకామె దగ్గర ఎంతచనువో అంతభక్తిగూడా కుదిరింది. వాళ్లింట్లోనాకే అడ్డంకీలేదు. యశోధరు చిత్ర విచిత్రమైన కథలు చెప్పుతూండేవాడు. నేను ఆశ్చర్యపోతూ వింటుండేవాడిని, యీసంగతులన్నీ ఎప్పుడు తెలుసుకున్నాడా! ఎవరిదగ్గర నేర్చుకున్నాడా అని! కొన్ని కథలువింటుంటే భయం కలిగేది. సంతోషం కలిగేది!

ఒకనాడు సాయంత్రం కాలవ గట్టుమీద కూర్చున్నాం. అప్పుడే కాలువనిండి వచ్చింది. కొంతసేపయ్యేటప్పటికి యశో 'శ్రీధర్'! యవ్వాళ కాలువలో మునకెయ్యాలి! రా! అంటూ చెయ్యిబట్టి లేవదీశాడు. యశో గజ యీతగాడు. ఆ కాలువను యీగట్టునుండి ఆగట్టువరకూ సులభంగా యీదుతాడు. ఒక్కొక్క మునుకకు ఫర్లాంగు దూరంపోయి తేల్తుంటాడు. దమ్ముపట్టడంలో అతనితో సమానమైనవాడు లేడనేచెప్పాలి. నాకు యీతబాగా చేతగాడు. కనికొద్దిగా నేర్చుకున్నాను యశోధరువల్ల. అతనిమాట తీసేయలేక

పరేనని గుడ్డలువిప్పి కాలువలోకిదిగాను. అతడు నాకంటే ముందుదూకి మునక లేస్తున్నాడు. నేను ఒడ్డునే యీదటం చూచి 'ఇంకా అక్కడేనా! లోతుకురా! యివాళ నీకు వెల్లికిలా పడుకోని యీదడం నేర్పుతా! యీ యీత నేర్చుకుంటే నీటి మీద పడుకొని ఎంతదూరం పోవాలనుకుంటే అంత దూరం పోవచ్చు.' అని చేయి పట్టిలాక్కుపోయాడు. నాకు భయమేసింది. కాని పైకి కనబడనీయలేదు. అతడు నన్ను చేతుల్లో నీళ్ళపైకి యెత్తి యిలా! అలా! అంటూ ఏవేవో చెప్పాడు. కాని నాకు బాగా చేతగాలేదు. కొద్దిసేపు శ్రమపడి ఒక విధంగా కొంత వరకు నేర్చుకున్నాను. యశోదరు నన్ను వదలి యీదుకుంటూ పోతున్నాడు. నేను కొంతసేపు యీదేటప్పటికి అలసట గలిగింది. నది మధ్యలో వున్నాను. గట్టుకు పోదామనుకుంటూ యీదుతున్నాను. కొంత దూరంపోయి అలసట తీర్చుకోటానికి నిలుచున్నాను. కాని అంతలోకే నా కాళ్లు లోపలికి చొచ్చుకు పోతున్నాయి. ఊబిలో దిగబడి పోతున్నాను. యశోదరుని కేక వేశాను ఊబిలోనుండి బయట పడటం అశక్యం. అతనికి నా పిలుపందలేదు. 'అన్నా! అన్నా!' అని కేక వేశాను. అప్పటికీ వినబడలేదు. నేను మునిగి పోతున్నాను, నీళ్లు కంఠం దాటుతున్నాయి. నాకు భయమధికమైంది. మళ్లీ గట్టిగా అరిచాను యశోదరు నావైపు చూచాడో లేదో నేను చూడలేదు. చేతులు పైకెత్తి మునిగి పోతున్నాను. అతడు వచ్చాడులాగుంది నిలువు యీతమీద నిలుచున్నాడు. చేతులు పట్టుకుని పైకిలాగటం మొదలుపెట్టాడు. అతడు నాకన్నా బలవంతుడు కావటం నామేలుకొరకే అయింది. ఏలాగైతేనేం బయటకులాగి ఒడ్డుకుచేర్చి పొట్టనొక్కాడు నీళ్లు తాగానేమోనని. యింకా అంతవరకు రాలేదు అందుకు సంతోషించాము. కాసేపయింతర్వాత లేచి కూర్చున్నాను. యశోధర్ నావంక ప్రశ్నా రకంగాచూస్తూ 'అటువూబి వుందని తెలిసి గూడా అటెందుకెళ్లావ్,' అన్నాడు. 'నేను సమాధానంగా కళ్లతోనే చెప్పాను నాకు తెలియద'న్నట్లుగా! నాడు నాప్రాణాలను కాపాడినదగ్గర్నుంచి అతని మీద స్నేహభావం మరింత వృద్ధి కాజొచ్చింది. యీసంగతి ఎవ్వరికీ తెలియనీయకుండా మామనసుల్లోనే పదిలపరచాం.

(సశేషము)

బాలాంబ

శ్రీ వేదము వేంకటకృష్ణశర్మ గారు

(గతసంచిక తరువాయి)

కలకల భానూదయమగు
సరి, కావేమావసీను సైనికవీరుల్
కరవాలశూల ముఖహరి
కరములతోఁ బాలకోటఁ గడువడిఁ జేరన్ ॥

ముందునకుఁగూడ నొకఁడేని మానవుండు
గానరాకున్న వారలక్కజమునంది,
మాయురే! యిదియేమి యన్యాయ? మిచట
నొక్కపిట్టయు మెలఁగ, దీటక్కదేమొ?

పతి మనల నిటు శోధింపఁ బన్నెనేమొ?
పోతరెడ్డి యొనర్చిన మోసమేమొ?
ప్రజలె యీగుట్టు మును బసిపట్టిరేమొ?
అడవియో? యూరొ? యేమిగారడియొ
యేమొ?

అనుచు సాయుధపాణు లాయధిపుబంట్లు
వాడలును, దోఁటలును, దొడ్లు, మేడ లిండ్లు
సందుగొందులు, వీథులుఁ జదుకములును
వేయికన్నుల నెల్లెడ వెదకిచూడ॥

ఒక్కతెఱువున, నొకపజ్జ, నొక్కమగువ
యగపడియె వారి, కాయమయండ కరిగి,
తెలిపి రామెకు రాజాజ్ఞతీరు వారు,
కాని మఱుమాట వల్కదా కాంత సుంత॥

బెదరించియు, నదలించియు
నుదలించియు నుత్తరమ్ము పొందఁగలే, కా

మదమత్తులైన సైనికు,
లదయత నాపడఁతి యుత్తమాంగముఁ
ద్రుంపన్

ఎగిరిపక్షియోఁ దలదవ్వునఁ
డెగిశూలెను మొండెముం బృథివిపయి,
నిటులన్
మగఁటిమిఁ జూపిన జోదు, ల
రిగిరి వడిం, గొండపీటి తేనింగనఁగన్ ॥

రాణియానతిఁ దలఁదాల్చి ప్రజలనెల్లఁ
బట్టణమునుండి యనిపి, తత్ప్రాణసమితిఁ
గాచు పూనిక మొయి శత్రుగణము, దన్నుఁ
జుట్టుముట్టిన నులుకదా శూరురాలు ॥

'దేవికాపద యేమైనఁ దెచ్చునేమొ
గుట్టుబయలైన' - నని, వారు గ్రుచ్చిగ్రుచ్చి
యడుగఁ, గలఁగక, జంకక, యళుకుగనక,
యధరమేనిఁ గదల్పదా యతివమిన్న॥

తనదు ప్రాణాపదయు నింతదలఁపకుండ
రాణి శాసనమును స్వధర్మమ్ముఁదీర్చి
శాశ్వతయశశ్శరీరము సంతరించె
సీత, యామెకు సాటుతా చేటులెవరు?

౭

పాలకోట నొకానొక పడఁతి తప్ప
నెవరు లేకుంట, నరవధ కెడములేక
పోయె, - ననివిన్న సుందరి పొగిలెమిగులఁ
దనదు పాచిక పాఱని తంతెఱింగి ॥

దారదుక్షోభచేఁ దాను ఘోరమైన
'హుకుము' నిచ్చి పశ్చాత్తాపమొందుచున్న

వేమపతి, సహృదయుఁడు, వివేకి, గాన
దారుణము జరుఁగమికి డెందమునవలరె॥

పాలకోటను బాలయు పాయకలనఁ
బ్రజలు కరవాలధారల పాలుగాక,
ప్రాణములఁ గాచికొనిరని ప్రభుఁడెఱింగి
మేనకోడలి ప్రతిభకు మెచ్చికొనియె॥

అకలుషాత్ముల కిన్కతృణాగ్నియట్లు
బగ్గుమని మండి తొలఁదొల్తఁ, బ్రశమనంబు
నందు వెంటనె, యిదినైజమగుట, వార
లాత్మనమిత పశ్చాత్తాప మందుచుంద్రు.

ధారుణీపతులెపు 'డెత్తువారి చేతి
బిడ్డలు' - గనుండక, స్వచిత్తవృత్తి యెట్లొ
యట్లువోవక, తమ మంత్రులను భవజ్ఞు
లిచ్చు సలహాలబడి రాజ్యమేలఁదగును॥

సమ్యగ్విచారి తా త్మాపచారమునకు
లజ్జపడి, వేమనృపతి, కళంకమెడలు
మార్గమెట్లని యోచించి మంత్రితోడ
నపకృతి సహింప బాలాంబ కంపెఁగమ్మ॥

అంతియేగాక యాతఁడనర్ఘమణుల
తళుకుఁజెక్కడపుంబసితనము గలుగు
పసిఁడిబొమిడిక మామెకుఁ బంపెఁ బ్రేమ
మెసఁగఁ గాన్కఁగ, సుందరి మెదఁగలంగ॥

మామపంపిన యా బహుమానమునకు
నాత్మఁబొంగక బాల, 'యిల్లలుకఁగానె
పండువగునొక్కొ?' - సుందరి గండకత్తె
యగుచునుండఁగ నాప్రజహాయిఁ గనునె?॥

౬

అనుకొనినయట్ల తదభాగ్యమున నెసంగెఁ
బాలకోట ననావృష్టి, పైరులెల్ల
నెండె, రైతుల కడుపులు మండిపోయె
దండిధాన్యాలు బొట్టలనిండుకొనియె

తెవులు గొంట్లైరి ప్రజలెల్లఁ దిండిలేమి,
నెమ్మగూళ్లయ్యెఁ బసులు గ్రాసమ్ము లేమి,
మెలఁగుదార్లయ్యెఁ జెఱువులు జలము లేమి,
ప్రభయడఁగెఁ బాలకోటకు వాన లేమి॥

దుర్భరక్షామదినములు దొలఁగిపోయి,
కడుసుభిక్షముమై దేశమడర, వరుణ
జపములును, యాగములు శివార్చనలు భక్తిఁ
బొనరిచిరి బాలమాంబయుఁ బోతిరెడ్డి॥

సరసముగఁ దిండి గింజలు దొరకునట్లు
బీదలకు గంజికేంద్రాలు వెలయునట్లు
నీటిసౌకర్యమెల్లెడ నెసఁగునట్లు
చేతనైనంత కృషిసల్పెఁ బోతరెడ్డి॥

అట్టియెడ వేమనృపతికి ముట్టఁజెప్పు
కప్పమునకేని పన్నులు గట్టలేని
రైతుజనమును బీడింపరామి నెఱిఁగి
మెదలకుండఁగఁ, గప్పంపు ముదలదూఁకె॥

పాలకోట పరిస్థితుల్ ప్రజల వెతలు
నున్నదున్నట్లు పతికిఁ బోతన్న దెలిపి
కరుణమున్నింపుఁ డీసారి, - కప్పమెల్ల
ముందటేఁ, డిత్తునని పంపె నుత్తరంబు॥

దానిఁగని యేమిసేయఁ బాల్వోని ప్రభుఁడు
మత్సరగ్రస్త సుందరి మంతకలనఁ
"గట్టవలెఁ గప్పమెప్పటికంటెనధిక
మని విధించి వసూల్ సేయఁ ననిపెబంట్ల

ఆదురాగతమరసి బాలాంబ, రాజ
భటుల రాపించి, కప్పము బదులు, దనకు
మామకానగనిడిన యాహేమమకుట
మొప్పకొనునట్లు వారిచేఁ ద్రిప్పఁగొట్టె ॥

ఆమెచేఁతకు సుందరి యాననమ్ము
గత్తివాటుకు నెత్రుచుక్కయును లేక,
వెలవెలంబాఱె, సతికిఁగోడలెసుబుద్ధి
గఱపెనని వేమ భూపతికడుఁజెలంగె ॥

"వింత ప్రకృతి"

శ్రీమతి
ఎ. నాగమాంబ

ఊరంతా ఒకటే గొడవ రత్నం మాయమైయిందని. ఎవరికి తోచినట్లు వారు చెప్పుకొంటున్నారు. అందులో చాలమంది ఆమెను గురించి సానుభూతిగానే మాట్లాడుకొంటున్నట్లువుంది; రత్నం పుట్టుపూర్వోత్తరాలు బాగా తెలిసిన వాళ్ళు 'మంచిపని చేసింది' అని తేలికగా అనేస్తున్నారు.

రత్నానికి తన తల్లిదండ్రులెవరో యెంత తపస్సు చేసినా తెలియలేదు యింతవరకు. తనని చేరదీసి, బ్రతుకు తెరవులను కల్పించినవాళ్లుకూడా సరిగ్గా చెప్పలేదు. ఆమె ఆమాటలు యెత్తేసరికి వాళ్ళు విననట్లుగా క్రొత్తసంగతులు చెప్పుకుపోయేవారు. వాళ్ళు అయిష్టతగా వున్నట్లు కనిపెట్టి ఆమె ఆగొడవయెత్తడం మానేసేది_గట్టిగా అడగడాన్కి ధైర్యం చాలక కాబోలు! వాళ్ళ యెదుట ధైర్యంతో నిలబడి ఒక్కమాట కూడ చెప్పి యింతవరకు యెరగదు పాపం! ఒక్కొక్కసారి వాళ్ళను చూచి భయపడేది కూడ. ఆవినయ విధేయతలు చూచి పొరుగింటి అమ్మలక్కలు యెంతో ఆశ్చర్యపడేవారు. కాని ఆయింట్లో వాళ్ళకుమాత్రం అది వేరువిధంగా కన్పించేది. అది రత్నం దురదృష్టం తప్ప వేరే కాదు కూడ!

రంగసాని పేరు ప్రఖ్యాతులు గడించుకొన్న వ్యభిచారిణి ఆవూళ్ళో. ఆమె మేళ నాయకురాలే కాకుండా ఎన్నో మేళాలను తనద్వార నడిపించేది. ఎంతోమంది అమాయక యువతులను వ్యభిచార వృత్తిలోనికి దింపిన భారత మహిళ. త్రాగుడు కూడ ఆయింట్లో అగ్రస్థానాన్ని అలంకరించింది. ఇంక ఆగృహం శోభ యెంత గొప్పగా వుంటుందో సంస్కారహృదయులు యిట్టే ఊహించగలరని అనుకుంటున్నా. సరసులతో సరదాగా కాలాన్ని గడిపేస్తున్నారు యువతీ యువకులు - దేశ కళ్యాణానికి కారకులు.

రత్నాన్ని రంగసాని మూడు నెలలు పసిపిల్లగా వున్నప్పుడు దక్షిణాదినుంచి తీసుకొని వచ్చింది. ఆమె అలాగ ఆడపిల్లల్ని కొని తెచ్చి సానులుగా తయారు చేసేది కూడ! రత్నం అంటే యేమాత్రం కూడ జాలిలేదు ఆయింట్లో. ఇంట్లో యావత్తు చాకిరీ ఒక్కతే చేయాలి. ఆనందం అనేది నాటివరకు ఆపిల్ల అనుభవించలేదు. ఆపూటకు కడుపు నిండితేనే చాలు అదే ఆనందం ఆ అనాధకు.

అసలు చిన్నప్పటినుంచి రత్నానికి ఆవాతావరణం అంటే యెంతో అసహ్యపడేది. త్రాగుడు మైకంలో స్త్రీలు పురుషులు యెంత అసహ్యంగా ప్రవర్తించేవారో ఆమెకు తెలుసు. చూడలేక కన్నీటితో కళ్ళను కూడ మూసికొనేది. అటువంటి యింట్లో వుండేదానికంటే చస్తేమేలు అని

ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నింపబోయిందికూడ. కాని చావంటే భయం - బ్రతుకంటే ఆశ.

వచ్చే పోయే మొగవాళ్ళకు వెట్టిచాకిరీ చేయడంతో ఆమె రోజులు గడిచిపోయాయి. యవ్వనంతో తొణికిసలాడుతున్న తన మాధురీ విగ్రహాన్ని అపవిత్రం చేస్తుందేమో అని యెంతో బాధపడేది. కాని తనకు ధిక్కరించే అధికారం మాత్రం యెక్కడిది? చుట్టు ప్రక్కల వాళ్ళు అందరూ అనడం మొదలుపెట్టారు. 'నిన్ను కూడ సానిగా చేస్తుంది' అని - వూళ్ళో విలాస పురుషులు 'క్రొత్తపిట్ట' తయారయిందని వువ్విళ్ళూరుతూ వుండేవారు.

ఆనాడు వివాహం జరగడంతో రత్నం తనకు అపూర్వ భవిష్యత్ వుందని వూహించింది. తనలాగే యీ భోగంకులంలోని యువతులందరకూ వివాహాలు జరిగితే యెంతో బాగుపడేది దేశం అని అనుకునేది.

వ్యభిచారం కులవృత్తి అని అంటగట్టారు పెద్దలు. పురాణాలు, వేదాలు కూడ చెప్తున్నాయట కూడ అలాగని. దేవలోకంలోనే వున్నప్పుడు యిక భూలోకసంగతి ఆలోచించడం అనవసరం. యీ వ్యభిచారంవల్ల యెంతమంది యువతీ యువకులు పాడైపోతున్నారో ప్రభుత్వం ఊహించదు. అయినా ప్రభుత్వం కూడ యేం చేయగలదు? అని ప్రశ్నించుకోవడం కూడ కొంత అజ్ఞానాన్నే సూచిస్తుంది. దేశంలో ప్రజలందరికీ సమానమైన సామాజిక పరిస్థితుల్ని కల్పించి కొంతవరకు యీ వ్యభిచార రాక్షసిని రూపుమాపవచ్చు! అన్నిటికి ముఖ్యంగా ప్రజలలో నైతిక పరివర్తన కలగాలి.

తనకు వివాహం అయిందని యెంతో ఆనందించింది. కాని ఆ ఆనందం యెంతో కాలం వుండలేదు. భర్త తను అనుకున్నట్లుగా లేడు. సోమరిపోతు, చదువు రాని మొద్దు, అజ్ఞాని, త్రాగుబోతు. రంగసాని యితన్ని తనకు సరసులను తీసుకొని రావడాన్కి, మేళాల్లో హార్మోనీ వాయించడాన్కి పనికొస్తాడని, యింట్లోపడి చెప్పినట్లుగా చాకిరీ చేస్తాడని యేదో వూరు నుంచి తీసికొని వచ్చింది. రత్నం మెడలో ఉరిత్రాడు వేసింది. రత్నం అతన్ని మంచి మార్గంలో పెట్టడాన్కి యెంతో ప్రయత్నించింది. కాని సాగలేదు.


ఇటువంటి యువకులు వందలకొలది వున్నారు నేడు దేశంలో! మేళాలు, వ్యభిచారానికి, దాని అభివృద్ధికి ఉపయోగపడడం తప్ప, వేరే కళాభివృద్ధికి సహాయపడడంలేదు. నీతి నియమంలేకుండ నాట్యకళను ఖూనీ చేస్తున్నాయి యీ భోగం మేళాలు - వీటిని అరికట్టలేకపోతున్నారు నేటి నాటకకళాకోవిదులు.

ఆ రోజు కారోజు ఎక్కువయ్యాయి రత్నానికి కష్టాలు. శాంతి, సుఖం లేదు. మొగుడు తనవాడు కాడు. రంగసాని చేతిలో కీలుబొమ్మ. తన శీలానికికూడ భంగం కల్గుతుందని ఎంతో భయంకూడ ఎక్కువైంది.

స్వేచ్ఛగా ఎక్కడయినా దాసీపనిచేసి బతకాలని నిర్ణయించుకుంది. ఆ రాత్రే బయల్దేరింది. ఎవరితో చెప్పకుండ వచ్చేసింది పట్నం. ఎక్కడా పని దొరక లేదు. కూలిపని చేయడం మొదలు పెట్టింది. స్వేచ్ఛాజీవితంలో ఆమె శరీరశోభ మరింత క్రొత్తదనాన్ని చేకూర్చుకొంది. మిస మిస లాడుతున్న నవయౌవనంతో ఆకర్షణీయంగా వుంది.

బ్రతుకు రోజు రోజుకీ బరువై పోతోంది. కూలీలు ఎక్కువై పోతున్నారు. పనులు చెప్పేవాళ్ళు తక్కువ; ఒకపూట కూడ అన్నం కడుపారతిని ఎరుగదు యింతవరకు. మళ్ళీ దుఃఖ సముద్రంలో పడింది. భరించలేకపోయింది కష్టాల్ని; జీవితంలో సుఖించే రోజులు లేవు; నిరాశ నిస్పృహ, ఆవేదన ఆందోళన మన్నూ మిన్నూ కలసినట్లుగా ముట్టడించాయి; ఆకలి బాధ ఎక్కువైంది.

అర్ధరాత్రి బజారు సందడి లేదు. నిర్మానుష్యమై పోయింది క్షణ క్షణానికి! మబ్బులు; తల దాచుకోవడానికి చోటు లేదు; ఆకలితో అలమటించి పోతోంది. ఆత్మహత్యకంటే మార్గం లేదు; భయంకరమైన హోరుతో గంభీరంగా వరదలతో ప్రవహిస్తోంది గౌతమీనది. ఉరకబోయింది గోదావరిలోనికి! ఎవరో చేయి పట్టుకున్నారు హఠాత్తుగ. వంద రూపాయలు కాగితం ఆకాశం మెరపుల్లో మెరిసింది; పురుషుడి ఒడిలో వాలింది. ధనాశ! వ్యభిచార రాక్షసికి గురి అయింది.



మద్రాసు సొసైటీ పిక్చర్స్ వారు తాము నిర్మించబోయే తెలుగు చిత్రానికి 'ప్రపంచము' అనియు, తమిళ చిత్రానికి 'ఉలగం' అని నామకరణం చేశారట. రెండు చిత్రాలు అమోఘంగా తయారయి ప్రజలమన్ననలకు పాత్రము కాగలవని వార్తలు.

♦ ♦ ♦

పుట్టిల్లు:-

రాజా ప్రొడక్షన్స్ వారి చిత్రం నర్సూ స్టూడియోలో ఆఖరి అంకంలో నున్నది. నవంబరు నెలాఖరుకు చిత్రనిర్మాణం పూర్తియగుతుంది.

బొంబాయి కెమెరామన్ శ్రీ వి. యన్. రెడ్డి గారు ప్రొడక్షన్‌తో తగవుపడి వెళ్లిపోయినదాని వలన వారిస్థానే శ్రీ అజిత్ కుమార్ బి. యస్. సి. గారు ఫోటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. తమిళ భాషలో కూడ యీ చిత్రాన్ని డబ్ చేయడానికి ప్రయత్నములు జరుగుచున్నవి. చిత్రం చాలా బాగున్నదని వార్తలు.

♦ ♦ ♦

పేదరైతు:-

రాజరాజేశ్వరీ వారి చిత్రం తమిళ వర్షన్ మొదట వెలువడింది. ఈ నెల 14వ తేదిన తెలుగు వర్షన్ కూడ విడుదలయింది. చిత్రం ఆకర్షణీయంగా నున్నది. శ్రీమతి కన్నాంబ సహజంగా నటించింది. అంజలీదేవి అమోఘంగా నటించింది. సంగీతం మనోజ్ఞంగా నున్నది.

పరదేశి -

అంజలీ పిక్చర్స్ వారి చిత్రం తెలుగు తమిళ భాషలలో తయారయి విడుదలకు సిద్ధముగా నున్నది. విడుదలకాబోయే చిత్రాలలో ఉత్తమమయినదిగా నుంటుందని వార్తలు.

♦ ♦ ♦

నాయిల్లు:-

ఉవరిండియా వారి చిత్రం, నిర్మాణం చురుకుగా సాగుచున్నది. చక్కని సన్నివేశాలు, శాస్త్రీయ సంగీతంతో ప్రేక్షకులను పరవశులుగా యీ చిత్రం చేయగలదనుకుంటున్నారు.

మేనరికం:-

♦ ♦ ♦

జంపన అండ్ నంది వారి యీ చిత్రం, జి. వరలక్ష్మి, నారాయణరావు, సావిత్రి, రామశర్మ మొదలగు ప్రముఖనటులు నటిస్తున్నారు. చిత్రనిర్మాణం ముఖ్యప్రాతిక భాగం పూర్తి అయింది.

దాసి:-

♦ ♦ ♦

రాజ్యం పిక్చరు వారి దాసి చిత్రంలో లక్ష్మిరాజ్యం, యన్. టి. రామారావు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. చిత్రం మూడువంతులు తయారైంది. ఇది చక్కని సాంఘిక చిత్రంగా రూపొందగలదు.

★ పరివర్తనము ★

శ్రీమతి అలివేలుమంగ తాయారు

రమేషుని భార్య విజయ. ఇంటి పనులలో నిపుణురాలు. భర్త యొక్క కనుసన్నలలో మెలంగునది. ఎక్కువ ఆలోచన పరురాలు. మధుర భాషిణి. ధర్మమనిన మిక్కిలి ఇష్టము. కాని సౌందర్య విహీనురాలు అగుటచే భర్త కంటికి ముల్లువలె గ్రుచ్చుకొనుచుండెడిది.

రమేషు మద్రాసులో ఒక పెద్ద కంపెనీలో పని చేయుచున్నాడు. అతనికి జీతము కూడా చాలా దొరుకుచున్నది. కాని అతడు సుఖముగా లేడు. దీనికి కారణము విజయ. వివాహమునకు ముందు కాలేజీలో చదువుచున్నప్పుడు అతను క్రొత్త క్రొత్త ఆలోచనా సామ్రాజ్యములో ఉర్రూతలూగుచుండెడి వాడు. వివాహమైన తరువాత అతని ఆలోచనా సామ్రాజ్యం మట్టిలో కలసి పోయినది. మొదట ఇంటి వారందరు పెండ్లి విషయములో బలవంతం పెట్టినప్పటికి రమేషు ఒప్పుకొనలేదు. ఆఖరుకు రమేషు తండ్రి చాల బలవంతం మీద విజయను అతని మెడకు చుట్టినాడు. రమేషు మనస్సు విరిగి పోయినది. వివాహమైన తరువాత రెండు సంవత్సరములు గతించినవి. అయినప్పటికి విజయను తన వెంట తీసుకొని వెళ్ళుటకు ఇష్టపడలేదు. విజయ మామగారి ఇంటిలోనే యున్నది. విజయమీద రమేషు ఉదాసీనతను చూచి అతని తండ్రి ఒకనాడు విజయను తీసుకొని మద్రాసు వెళ్ళెను. తన మనుమరాలు కమలనుగూడా వెంబడి తీసుకొనివచ్చి విజయకు సహాయముగా నుండునని వదలి వెళ్ళెను. రమేషు మనస్సు విజయనుచూచి అసహ్యముతో నిండెను. కాని తండ్రి ఎదుట ఏమియు అనుటకు నోరు రాలేదు. అతడు విజయ తన జీవితమంతయు నాశనము చేయునని అనుకొనెను. పాపము విజయ ఏమి చేయును? ఆమె రమేషుని దేవుడనుకొనుచుండెను. అతని సేవచేయుట కొరకామె యువ్విళ్ళూరుచుండెను. కాని రమేషు ఆమెతో మాటయైనను మాట్లాడడు.

కమల 18 సంవత్సరముల బాలిక. ఆమె రమేషునకు పెద్ద అక్క కూతురు. రమేషు యింట్లో ఏది మాట్లాడినా ఈ బాలికతోనే. విజయకు అతని ఎదుటకు వచ్చుటకుకూడా అవకాశం లేదు. పతిని సంతోషింప చేయుటకు ఆమె వివిధ రకాల ప్రయత్నములు చేయును. అవి అన్నియు నిష్ఫలములు. అతనిని ప్రసన్నుని చేసుకొనుటకై నానా విధములైన శృంగారము చేసికొనును. అప్పటికీ అతనికి దూరముగనే యుండును భర్తయొక్క మధురమైన నవ్వుకొరకు, అతని పెదవులనుండి వెడలు తీయని శబ్దముకొరకు ఆమె హృదయ కవాటములు తెరచుకొని వేచియుండును. ఇది యంతయు సౌందర్య విహీనతచే కలిగినది. ఆమె భర్తకు తన మీద ప్రేమ యుండవలయునని కోరుకొనును. ఆమె దీని కొరకు లెక్కలేనటువంటి ప్రయత్నములు చేయును. విజయ ఈ ప్రయత్నములలో ఓడిపోయి విచార సముద్రములో మునుగును.

ఆ రోజున సాయంకాల సమయము, రమేషు ఆఫీసునుండి అప్పుడే వచ్చెను. కోటు విడిచి మేకునకు తగిలించెను. మరియు ఒక దీర్ఘ నిశ్వాస తీసుకొని కుర్చీలో కూర్చుండెను. ప్రతిరోజు అతను రావటముతోనే కమలవచ్చి టీ తెచ్చిఇచ్చును. కాని ఈ రోజున కమల రాలేదు. రమేషు కొంచెముసేపు ఆమె రాకకై నిరీక్షిస్తూ కూర్చున్నాడు, అప్పటికిని ఆమె రాలేదు. రమేషుకు కోపం వచ్చినది. అతను పెద్దగా పిలిచాడు "కమలా!" అని. ఇంతలోనే విజయ గది బయట నిలుచుని భయపడుతూ "కమలకు ఇవ్వాళ జ్వరము వచ్చినది, ఆమె మనస్పృహలో లేదు. ఊరకే పలవరించుచున్నది" అనెను. రమేషు ఒక క్షణము భయపడెను. కాని అతను విజయ వైపు చూడనన్నా చూడలేదు. విజయకు ఈ వ్యవహారము క్రొత్తది కాదు. ఇది ప్రతిరోజు జరిగే నాటకమే! ఆమె తొందరగా అక్కడనుంచి కదలిపోయెను.

కమలయొక్క జ్వరము సంగతి రమేషుని కొంచెము భయపెట్టెను. అతను తిన్నగా లోపలికి వెళ్ళెను. కమల ఒళ్ళు తెలియకుండా మంచము మీద పడుకొని యుండెను. అతను కొంచెము సేపు ఆమె దగ్గర కూర్చుని తిరిగి బయటకు వెళ్ళెను. అతను వెంటనే డాక్టరును పిలువవలెనని అనుకొనెను. కాని, ఇంకను జీతము రాలేదు, దగ్గర రూపాయలు లేనందున, డాక్టరుకు ఫీజు ఎట్లా ఇవ్వవలెనని ఊరుకొనెను. తిరిగి రాత్రికి అతను ఇల్లు చేరుకొనెను. అప్పటికికూడా కమలయొక్క జ్వరము తగ్గలేదు. ఇంకా ఎక్కువైనది. విజయ కమలవద్ద కూర్చుని యున్నది. రమేషు తన గదిలోనికి వచ్చెను. అతనికి తన మేజామీద ఒక కవరు కనుపించెను. ఎక్కువ సంతోషముతో దానిని విప్పెను. దానిలో పదిరూపాయల మూడునోట్లు కలవు. మరియు ఒక ఉత్తరముకూడా పెట్టియుండబడెను. రమేషు ఆశ్చర్యముతో దానిని చదివెను. ఉత్తరంలో సుందరమైన అక్షరములలో ఈ విధముగా వ్రాయబడియుండెను.

ప్రాణపతీ!

నేను ఈరోజున సాహసించి ఈ ఉత్తరం వ్రాయుచుంటిని, నాయొక్క తప్పును క్షమించండి. మీతో మాట్లాడు భాగ్యము నాకు ప్రాప్తి లేక పోవుటచే ఈ ఉత్తరం ద్వారా మీతో నామనస్సులోని మాట చెప్పుచున్నాను. కమల జ్వరముచూచి నాకు భయము వేయుచున్నది. ఆమెను ఏ డాక్టరుకైనా చూపించుట అత్యవసరము. మీయొక్క జీతంరానందున మీదగ్గర డబ్బు ఉండదని తెలిసి నాన్నగారుయిచ్చుట వచ్చినప్పుడు నాకిచ్చిన ఈరూపాయలు మీకిచ్చినాను. తొందరగా మీరు డాక్టరుని పిలుచుకొనిరండి. మీయొక్క క్షమార్పణ అడుగు...మీ..

విజయ.

రమేషు ఉత్తరమును పూర్తిగా చదివెను. ఈ ఉత్తరం రమేషుని మనస్సును కలచివైచినది. విజయయొక్క ఉదార స్వభావమునుచూచి అతనికి ఆశ్చర్యము వేసినది. అతడు మనస్సున ఈ విధముగా ఆలోచించుకొనుచుండెను. "అయ్యో! నేను విజయను ఎంత కష్టపెట్టుతుంటిని." అని అతను ఈక్షణమే వెళ్ళి విజయను క్షమించమని అడుగవలయునని అనుకొనెను. కాని సంకోచము ఈ విధముగా చెయ్యనివ్వలేదు. అతను పక్కమీద పడుకొనెను. కాని నిద్రపట్టలేదు. ఏమో, ఎప్పుడో అతని రెప్పలు మూసుకొనినవి.

కమల జ్వరము ఎక్కువయ్యెను. ఆమెకు స్మారకము లేదు. రమేషు చాలా భయపడుచుండెను. అతను డాక్టరు దగ్గరకువెళ్ళెను. డాక్టరువచ్చి మందు ఇచ్చి వెళ్ళిపోయెను. కాని కమల జ్వరము తగ్గలేదు. విజయ కమల వద్దనుండి కదులుటలేదు. ఆమె దుఃఖమును చూచువారెవరును లేరు. ఆఖరుకు ఆమె ఉండబట్టలేక ఏడుస్తూ రమేషు దగ్గరకు వెళ్ళి "మీరు కమల తల్లికి వైరు ఇవ్వండి. నాకు చాలా భయము వేయుచున్నది" అనెను. రమేషు జవాబివ్వలేదు. వినియు కూడా విననట్లుండెను. విజయయొక్క దుఃఖము కట్టతెగి ప్రవహించు నదివోలె అయినది. ఆమె బిగ్గరగా ఏడుస్తూ "మీహృదయమున ఇప్పటికి కూడా దయలేదా! ఇటువంటి విపత్తులో గూడా ఇంత నిర్దయ ఎందులకు? నేను కురూపిని. దీనిమూలముగ మీరు నేనుహృదయవిహీనను కొనుచున్నారా? నేను అందమైన దానను కాను. దీనిలో నాతప్పేమి?" కోపముతో ఈమాటలు అని ఇంకను వెక్కి వెక్కి ఏడ్చెను. రమేషు దీనిని చూడలేకపోయెను. అతని హృదయము పశ్చాత్తాపముతో నిండి యుండెను. అతను తనయొక్క నిర్దయను తెలిసుకొనెను. అతను విజయతో మాట్లాడవలయుననుకొని విజయా! నన్ను క్షమించు అని అనబోవుచుండగా స్పృహ లేనటువంటి కమల కన్నులు తెరచెను. ఆమె అత్తమామలను చూచెను. పెదవుల మీద చిరునవ్వు నాట్యము చేసెను. రెండవక్షణము లోనే శరీరము చల్లబడినది. రమేషు పిచ్చివాడై పోయెను. అతను తన అక్కకు ఏమిజవాబు చెప్పును? అతని దుఃఖమంతా విజయమీద కోపముగా మారి

పోయెను. ఏడుస్తున్న విజయనుచూచి నీమూల మునసే నాకమల పోయినది. ఛీ! దుర్మార్గురాలా! నా ఎదుటనుంచి తొలగిపో! వెళ్ళు-వెళ్ళు; చెరువులో పడి చచ్చిపో. నీవు లేక పోవుటవల్ల ఈ ప్రపంచమునకు వచ్చిన నష్టమేమి!" అనెను. విజయ వెంటనే లేచి నిలువబడెను. ఆమె హృదయము దుఃఖపూరితమయ్యెను "మీయొక్క అజ్ఞానసారము నేను ఇప్పుడే చెరువులో పడి చనిపోవుటకు సిద్ధముగా నున్నాను. కాని వెళ్ళేముందు ఒక మాట అనెదను. మీరు నేను అందముగా లేనందువల్ల త్రోసివేయుచున్నారు. మీకు దీనికి స్వతంత్రమున్నది. కాని స్త్రీ కురూపియగుటకు ఆమెయా కారణము? నేను ఈశ్వరుని అడుగుదును. నీవు నాకెందుకు అందమివ్వలేదని. మీరు నన్ను వెళ్ళగొట్టండి. చంపివెయ్యండి.-కాని మీరు నాకు దేవునితో సమానము. మా హిందూ స్త్రీలు పతిని దేవుడనుకొందురు. ఒక అందమైన స్త్రీ కురూపి పతిని ఈ మాదిరిగా చేస్తే సంఘము ఆమెను కులటయంటుంది కాని, కురూపి స్త్రీమీద పురుషుని నిర్దయను చూచి చెప్పేవారు ఎవరులేరు. ఇదే సంఘముయొక్క ధర్మము. ఈమాటలను పోనీండి. మీరు నాయొక్క సర్వస్వము. చచ్చేటప్పుడుకూడా మీయొక్క విచారముతోనే చస్తాను. నేను చచ్చినతరువాత అందమైన కన్యను వివాహం చేసుకొనండి. ఇదే నాయొక్క కోరిక. ఇక నాకు సెలవు."

విజయ వెళ్ళిపోయినది. రమేషు కొంచెముసేపు శిలాప్రతిమవలె కూర్చుండెను. విజయ యొక్క ఒక్కొక్క మాట అతని చెవులలో ప్రతిధ్వనించుచుండెను. అతను పిచ్చివానివలె విజయ వెంట వెళ్ళెను. సముద్రము చాలా శబ్దముతో భయంకరముగా నుండె రమేషు చేరుకొనే ముందుగానే విజయ సముద్రములో దూకెను. రమేషు "విజయా" అని అఱచెను. కాని నదియొక్క అలలు విజయను తనలోనికి లాగుకొని పోయెను. వెంటనే రమేషుకు కల్లు తెరచెను. కల భంగమయ్యెను, అతను ఇంకను పడుకొ యుండెను. అతని శరీరమంతయు చెమటలుచే తడి ముద్దయ్యెను. అతను పెద్దనిశ్వాసము తీసుకొని అన కొనెను." అబ్బా! ఎంత భయంకరమైనకల! కలలో [illegible]జయ అన్నమాటలు అతని కర్ణములకు వినవచ్చుచుండెను. అతని హృదయము పశ్చాత్తాపముచే నిం యుండెను. అతను శీఘ్రమే లోపలకి వెళ్ళెను అక్కడ విజయ కమలను హృదయమునకు హత్తి కొని నిద్రపోవుచుండెను. రమేషు ఆరోజే విజయ వైపు ఆసక్తితో చూచెను. ఆమె ముఖము మీ అమాయకత్వము చూచి ఆశ్చర్యపడెను. రమేష ఆమెను ఎంత కురూపి అనుకొలెనో ఆమె అం కురూపి కాదు. ఆమె ముఖముమీద ఒకవిధమై శాంతి ప్రజ్వరిల్లుచుండెను. అతను తన నడవడికి పశ్చాత్తాపము చెందెను. అతను కమల చేయి పట్టుకొ చూచెను. ఆమె జ్వరము తగ్గినది. ఆమె గా నిద్రలో నున్నది. కాళ్ళ చప్పుడువిని విజ లేచినది. ఎదుట రమేషునిచూచి భయపడిన రమేషు "విజయా! నన్ను క్షమించు. ఇన్ని రోజు నేను నిన్ను తెలిసికొనలేక పోయితిని. ఇప్పు నా నేత్రములు తెరుచుకొన్నవి. బాహ్య సౌం ర్యంలో నేను తిరుగుచుంటిని. కాని రోజున నేను నీ యొక్క లోపల సౌందర్యము చూడగలిగితిని. నేను నీకు అసంఖ్యాక కష్టముల కలిగించితిని. అవన్ని మరచి నన్ను క్షమింపుమ విజయా! అప్పుడే నాకు శాంతి కలుగును." విజ కొంచెముసేపు ప్రతిమవలె నిలుచున్నది. ఆమె తన చెవులమీద విశ్వాసములేదు. తనయొక్క నీడ కూడా చూడని రమేషేనా ఇట్లా అనుచున్న ఆమెకు ఆశ్చర్యము వేసినది. కాని రమేషు ఆ చేతులను పట్టుకొనిన తరువాత తెలసినది ఇది కాదని. ఆమె కనులలోనుండి ఆనంద భాష్పము రాలినవి. రమేషులో ఈ పరివర్తన ఎట్లు అ నది? ఇది ఆమెకు ఇప్పటికికూడా తెలియదు.

లోకవార్తలు



ఆంధ్రవిశ్వవిద్యాలయపు స్వర్ణోత్సవనిధికి చీరాల, పేరాలలో రు 26732 లు వసూలయినది.

◆ ◆ ◆

జపానునుండి బియ్యం గింజపై బ్రిటీషు బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషనుకు ఒక లేఖ వ్రాయబడిందట.

◆ ◆ ◆

చేనేత పరిశ్రమకు సహాయార్థం ఇండియా ప్రభుత్వ వాణిజ్య శాఖవారు మిల్లువస్త్రాలపై గజానికి మూడు పైసలు చొప్పున సెస్సు విధించి ఒక నిధిని ఏర్పాటుచేశారు. ఈనిధిని ఖర్చుచేసే విషయంలో కేంద్రానికి తగుసలహాల నివ్వడానికి సలహా సంఘ నియామకం జరిగింది.

◆ ◆ ◆

గర్భిణిస్త్రీల ఉమ్మినీటిని రసాయనికంగా పరీక్షించి పుట్టబోయే బిడ్డ కొడుకో, కూతురో ఖచ్చితంగా చెప్పవచ్చునని బ్రిటిషు మెడికల్ జర్నల్‌లో ఇద్దరు అమెరికను డాక్టర్లు ఒక వ్యాసంలో వివరించారు.

◆ ◆ ◆

శాస్త్రీయ పద్ధతులలో పశు సంపదను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ గోసంవర్ధన దినోత్సవసందర్భంలో ఆలిండియా రేడియోనుంచి వివరించారు.

◆ ◆ ◆

ఆంధ్రవిశ్వ విద్యాలయపు రజతోత్సవ సందర్భమున అజాద్, శ్రీప్రకాశ ప్రభృతులకు సన్మానం ఏర్పాటు చేయబడింది.

భర్తల కొరకు యింటిపని, వంటపని మొదలైనవన్నీ చూసి పెడుతున్నందుకు భర్తలు భార్యలకు జీతాలివ్వాలని స్కాటిష్ లాయర్ల సంఘమువారు ఒక సూచన చేశారు.

◆ ◆ ◆

విదేశాలలో చేనేత వస్త్రాల అమ్మకానికిగాను ఆగ్నేయాసియాలో పర్యటించడానికి ప్రత్యేకోద్యోగిని ఇండియా ప్రభుత్వం పంపుచున్నది.

◆ ◆ ◆

విడాకులిచ్చిన నిజాం కోడలికి 10 లక్షల రూపాయలు మనోవర్తిగా నిచ్చినట్లుగా వార్త. ఆమె 1948 నుండి ఐరోపాలోనే యుంటున్నది.

◆ ◆ ◆

నిడుబ్రోలులో కళాశాల స్థాపన నిమిత్తం 50 వేల రూపాయల విలువగల భూమిని కొల్లి మంగమ్మగారు దానం చేశారు.

◆ ◆ ◆

మెర్కారాకు 12 మైళ్లదూరంలో యంతికొప్ప గ్రామంలో 17 సం. ల వయస్సుగల బాలిక ఆరు మాసములనుండి అన్నపానములు లేక పరిపూర్ణమైన ఆరోగ్యముతో వర్ధిల్లుచున్నదట.

◆ ◆ ◆

ఆహారధాన్యాలపై పూర్తిగా కంట్రోలు సాధ్యము కాదని పండితనెహ్రూ సూచించారు.

◆ ◆ ◆

యునైటెడ్ స్టేట్సు ఆఫ్ అమెరికా ప్రసిడెంటుగా ఐసెన్ హోవర్ ఎన్నుకోబడ్డాడు

మద్రాసు కార్పొరేషన్ డిప్యూటీమేయరుగా శ్రీమతి సరస్వతీ పాండురంగం ఎన్నుకోబడ్డారు.

◆ ◆ ◆

చెన్నపురిని ప్రత్యేక పరిపాలనా ప్రాంతంగా ఏర్పరచి తక్కిన వివాదరహిత ప్రాంతాలతో తక్షణం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది.

◆ ◆ ◆

తుంగభద్ర ప్రాజక్టుక్రింద వెంటనే ఆయకట్టు అభివృద్ధికి సమగ్రమైన పథకం రూపొందించడానికి ఉపసంఘం నియమించబడింది.

◆ ◆ ◆

ఇండియా నదీ జలాలలో నూటికి 6 వంతులు మాత్రమే ఇరిగేషన్‌కు ప్రస్తుతము వినియోగమౌతున్నది. అయితే పంచవర్ష ప్రణాళికలోని ప్రాజెక్టులను పూర్తిచేయడం జరిగితే అదనంగా నూటికి మరి 7 వంతులు నీరు వాడుకోబడుతుందని అధికార రీత్యా ప్రకటన.

◆ ◆ ◆

శ్రీ రామకృష్ణ పరమహంసవేద విద్యార్థి గ్రంథాలయానికి ప్రారంభోత్సవముచేస్తూ స్వామీ నిత్యబోధానందగారు త్యాగబుద్ధిలేక ప్రజాసేవ అసంభవమని వక్కాణించారు.

◆ ◆ ◆

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి 2½ కోట్ల రూపాయలను విరాళం యివ్వడానికి రైతులు సిద్ధంగా నున్నామని మద్రాసు ముఖ్య మంత్రికి మెమొరాండం సమర్పించారు.

◆ ◆ ◆

చేతిపనుల అభివృద్ధికి ఢిల్లీలో శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయగారి అధ్యక్షతన సలహా సంఘం నియమించబడింది.

◆ ◆ ◆

గోల్కొండలో జరుగనున్న 58.వ కాంగ్రెస్ మహాసభ అతి నిరాడంబరంగా జరుగాలని పండిత నెహ్రూ సూచించాడు.

ఇండియానుండి తమలపాకుల ఎగుమతిని పాకిస్తాన్ నిషేధించడం కారణంగా కరాచీలో తమలపాకుల వెల విపరీతంగా పెరిగింది. రూపాయకి 10 తమలపాకులు అమ్మబడుతున్నవట.

◆ ◆ ◆

భూదాన యజ్ఞకార్యక్రమ సందర్భంలో తమిళనాడు దక్షిణ ప్రాంత్యంలో పర్యటన చేస్తున్న శ్రీ శంకరావుదేవ్‌కు 600 యకరాల భూవసతిగల భూస్వామి ఒక యకరం 31 సెంట్లు దానం చేయగా దానిని స్వీకరించ నిరాకరించాడు.

◆ ◆ ◆

నందికొండ, సిద్ధేశ్వరం ప్రాజక్టుల నిర్మాణమునకవసరమయిన ధన, జన సహాయం ప్రజలు చేకూర్చగలరనీ సత్తెనపల్లి సభలో తీర్మానించబడింది.

◆ ◆ ◆

బెంగాల్ హోంశాఖ మంత్రి బంగారు తొడుగు కలాన్ని సీల్డా రైల్వే స్టేషనులో జేబునుండి ఎవరో కొట్టేశారట

◆ ◆ ◆

మెడికల్ కాలేజి విద్యార్థిసంఘ వార్షికోత్సవ సందర్భమున గవర్నర్ శ్రీ ప్రకాశ డాక్టరు పట్టా పుచ్చుకొన్న వారంతా పల్లెటూళ్లకుపోయి అక్కడ స్థిరనివాసులు కావాలని సలహా యిచ్చారు.


◆ ◆ ◆

శరణార్థుల వసతికి ఎంత ఖర్చుకైనా సరే వెనుకాడమంటూ కేంద్ర ప్రభుత్వమువారు బెంగాలు ప్రభుత్వమునకు హామీ యిచ్చారు.

◆ ◆ ◆

బీహార్ పోలీసు శాఖలో ఆడపోలీసు దళ మొకదానిని నిర్మించడానికి బీహారు ప్రభుత్వం యిటీవల చేసిన నిర్ణయ ఫలితంగా ఇద్దరు ఆడ హవాల్దార్లను, కొంతమంది కానిస్టేబిల్సును రిక్రూట్ చేశారు. వీరిని అనుమానంగానున్న ఆడవాళ్లను సోదా చెయ్యడానికి, టిక్కట్టు లేకుండా రైళ్లలో ప్రయాణంచేసే ఆడవాళ్ళను పట్టుకోడానికి వినియోగిస్తారట.





జాతిరత్నాలు : రచయిత్రి ఇల్లిందల సరస్వతీదేవిగారు. వెల రు 1-8-0. లభ్యస్థానం : 'సుశీలావాడీ' హిమయతునగరు, హైదరాబాదు (దక్కన్)

శ్రీ సూరవరము ప్రతాపరెడ్డిగారు దీనికి విపులముగ పీఠిక వ్రాశారు. దానిలో 2-వ పేజిలో పని-పాట అన్నారు. ఈ ప్రాంతాల్లో పాటు వాడుకలో ఉండి, పని వేఱు పాటువేఱుగ ఉన్నది. పని పాటు లేకుండా మొద్దులాగ తిరుగుతున్నావు, అని - పాట అంటే అర్థముసరిగ అతకడములేదు. కూచిరామాయణము అంటే అధ్యాత్మ రామాయణము కాబోలు. నమశ్శివాయ, శాంతాయ, సమస్తదోషాయ, కీర్తన దానిలోనిదే. ఈ కీర్తనల పుట్టుక లెవరివలననో శ్రీ రెడ్డిగారు పరిశోధించి వ్రాయించాలి. శ్రీ సరస్వతీదేవిగారు యతిభంగము మాటలలో "ముత్యాల ముగ్గులు - పెట్టేటి వారు, మాణిక్యముల దివ్వె - పట్టేటి వారు, మకర తోరణములు కట్టేటి వారు, పచ్చాకు పందిళ్లు వేసేటి వారు" అని వ్రాసినారు.

మూలము ముద్రణములో "ముత్యాల ముగులు మురువొప్ప బెట్టి, మాణిక్యముల దివ్వె మానుగ బట్టి' పే పచ్చపందిళ్లు వేసేటివారు, కనువిందు తోరణాల్ కట్టేటివారు అని వున్నది. (14 వ పేజి)

ఇందులో యతి దోషముల బోగొట్టిశారు. శ్రీమతి సరస్వతీదేవిగారే ఇంకను విశేషముగ స్త్రీ పాటల సేకరించి వానిపై వ్యాసముల ప్రచురించుచుండిన మేలు. ఆచారములు నీతులు మొదలయినవి సులభగ్రాహ్యములుగ నుండు నీ పాటలు ముఖ్యముగ వెలువడదగినవి.

ధర్మరాజు జూదములో చూడండి

1 అలికి విడిచిన గుమ్మము దాటరాదు.

2 దీపములేకుండగ యిల్లుండరాదు

3 సానమీద గంధము పూసుకోరాదు.

4 జంట పెండ్లిండ్లు చేయకూడదు.

5 దూలములేక నిల్లుండరాదు.

6 కట్టివిడిచిన బట్ట కట్టరాదు.

ఈ యాచారములన్నియు పల్లెటూళ్లలో నిలిచియున్నవి - ఈ 'జాతిరత్నాలు' సంపాదించి తెలుగు బాలికలకు పాఠ్య గ్రంథములుగ నుంచుటకు యత్నించవలెను. శ్రీ సరస్వతీ దేవిగారువంటి విదుషీమణులే తగినవారు.

యే. చినరామలక్ష్మి

మహారసాయనము : అనువాదకుడు దాసశేషుడు-నూరుపుటలకు మించి ఉన్నది. వెల 1-0-0, 1952 దొరుకుచోటు-దాసకుటీ-అంగలకుదురు (వయా) తెనాలి.

శ్రీ శ్రీ 104 శ్రీమాన్ సీతారామదాసు ఓంకారనాధుడు ఒక బంగాళీ యోగీశ్వరుడు. ఈయన శ్రీ రామాశ్రమమును, దుమహరదా - హుగ్లీలో ఏర్పరుచుకొన్నాడు. ఈయన 1892 లో జన్మించేడు, ఇప్పుడు అమూల్యమైనసేవ చేస్తున్నాడు. ఈ మహానుభావుడు వంగభాషలో రాసిన గ్రంథం పేరే 'మహారసాయనము'. హిందీలోకి అనువదించబడగా దానిని దాసశేషుడు తెలుగులోకి అనువదించేడు. ఇది నిజముగా వెలలేని గ్రంథము.

ఓంకారనాధుడు నామకీర్తన (అనగా ఈశ్వరనామం పదేపదే ఉచ్చరించడం) యొక్క మహిమను ఈ గ్రంథంలో వెల్లడించేడు. పుస్తకమంతాకూడ పరమాత్మకి, మానవుడికి సంభాషణ రూపంలో రాయబడింది. నామ మహిమను గురించి పూర్వ గ్రంథాలలోని శ్లోకాలు అక్కడక్కడ చక్కగా పొదిగించబడ్డాయి. గ్రంథం రసవంతంగా ఉంది. శైలి సులభ గ్రాంథికం. ఈశ్వర సాక్షాత్కారాన్ని నామకీర్తన ద్వారానే పొందవచ్చు అని ఈ గ్రంథం సాక్ష్యమిస్తూంది. ఈ కాలానికి ఇటువంటి గ్రంథం చాల అవసరం.

టే. కా.

వావిళ్ల హస్తరేఖా శాస్త్రం : రచయిత :వడ్డాది వీర్రాజుగారు ; ప్రచురణ : వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్సు, నెం. 292 ఎస్ప్లనేడు, మద్రాసు 1. వెల రు 2-0-0.

ఈ గ్రంథము హస్తరేఖల ద్వారా భవిష్యత్తును తెలిసికోగోరువారికి ఉద్దేశించి వ్రాయబడింది. ఇందు హస్తరేఖా శాస్త్రమునకు సంబంధించిన అనేక విషయములు క్షుణ్ణంగా వివరించబడినవి. ఇందలి చిత్రములు వివిధ హస్తాలలోని రేఖల తీరును తెలుపునట్టివిగా నున్నవి.

జ్యోతిషము, హస్తసాముద్రిక శాస్త్రములాంటివి మానవుడు కష్టదశలో నున్నప్పుడు ఆశారేఖలను పొడకట్టించి ఉత్సాహ పరుస్తుంటవి. ఈ గ్రంథము అట్టివారికి ఎంతైనా ఉపకరించవచ్చును.

అశ్విన్ ఇంజక్షన్ విధానము : డాక్టరు జి. వి. యన్. ఆచార్య ; ప్రచురణ కర్తలు డాక్టరు బ్రదర్స్, చేబ్రోలు, వెల రు 3-8-0.

ప్రస్తుతము ఆంగ్లవైద్యము బాగా ప్రచారములోనున్న రోజులలో ఇంజక్షన్ల చికిత్స విశేషముగా ప్రజాభిమానము పొందియున్నది. అందువలన గ్రామాలలో సయితము నాటువైద్యులు ఇంజక్షన్ విధానము నేర్చుకొనవలెననెడి ఆసక్తి బాగా పెరిగింది. కాబట్టి ఆయుర్వేద మందులతోబాటు ఇంజక్షన్లనుచేయ నేర్చుకోగోరు నాటువైద్యులకు యీ గ్రంథము ఎంతైనా ఉపకరించవచ్చును.

సామాన్య ప్రజానీకానికి సయితము ఇంజక్షన్ విధానమును గురించి విజ్ఞానమును ప్రసాదించును. ఇందులో రోగములు, ఔషధ నిర్ణయము, చికిత్సలు, ఔషధగుణ దీపిక మొదలగు విషయములు కలవు. ఇందులోని చిత్రములు ఇంజక్షన్ విధానమును సూచించునట్టివిగా నున్నవి.

బీదబిడ్డ : విద్వాన్ గిద్దలూరు గురుస్వామిగారు, శ్రీ శారదా భవన ప్రచురణ, పందిళ్లపల్లి, (వయా) వేటపాలెం, గుంటూరు జిల్లా. వెల రు 1-4-0

ఈ చిన్న నాటకము సహజమైన ధోరణిలో చక్కగా రచించబడింది. ఇందులో జమీందారీలలో ఉద్యోగుల నిరంకుశత్వమువలన ప్రజలు ఎట్లు కష్టపడుచుండునది, బీద ప్రజానీకపు ఉదార హృదయ సౌశీల్యాలు చాల బాగ చిత్రించబడినవి.

శ్రీ గురుస్వామిగారు బీద ప్రజానీకములోనుండి వెలువడిన కవియగటచే వారి కష్టసుఖాలను, ధార్మిక, త్యాగ ప్రవృత్తులను దృష్టిలో నుంచుకొని యీ గ్రంథ రచనకు పూనుకోడంవలన వర్గచైతన్యానిన్ని కల్గించకలిగారు.

ఇందలి శైలి, పొందిక సరళంగాను, చక్కగా నున్నది.

శాండిల్య భక్తి సూత్రములు : అనువాదకులు : శ్రీ నిర్వికల్పానంద స్వాముల వారు, శ్రీ రామకృష్ణమఠం ; ప్రకాశకులు : శ్రీ వ్యాసాశ్రమము, ఏర్పేడుపోష్టు, చిత్తూరు జిల్లా. వెల 0-8-0.

శ్రీ స్వాములవారు భక్తి ప్రబోధకమైన శాండిల్య భక్తి సూత్రములను ఆంధ్రానువాదము చేసి మహోపకారము చేసినారు.

భక్తి తత్వాన్ని చక్కగా అర్థం చేసికొని ముక్తి సాధనకు కృషిచేయువారికి యీ గ్రంథ పఠనము ఉపకరించగలదు.

దీపావళి సంచికలు

'మాతృసేవ' సంచిక మా కార్యాలయమునకు చేరినది.

సంచిక చాల ఆకర్షణవంతంగా నున్నది. ఇందులో శ్రీ కరిమెళ్ల సత్యనారాయణ, టేకుమళ్ళ కామేశ్వరరావు, కవికొండల వెంకటరావు, శ్రీ పా. పద్మరాజు, వేదము వేంకట కృష్ణశర్మ ప్రభృతుల రచనలుకలవు. కథలు, గేయాలు, సారస్వత చర్చలు, హాస్యరచనలు, రాజకీయ వ్యాసాలు చాలా యున్నవి.

సంచిక వెల రు 0.10.0, సంపాదకుడు శ్రీధర్ ; ప్రాప్తిస్థానము 25 ఎ, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు 1.

'బాల' సంచిక మా కార్యాలయమునకు చేరినది.

సంచిక చాల అందంగా రూపొందింది. ఇందలి కథలు, నాటికలు, చిత్రాలు బాల బాలికలను విశేషముగా ఆకర్షించగలవనుటలో సందేహములేదు.

బాలబాలికలకు వినోద విజ్ఞానములను సమకూర్చుటకుగాను 'బాల' చేయుచున్న కృషి అపారము.

సంపాదకుడు శ్రీ న్యాయపతి రాఘవరావుగారు, ప్రాప్తిస్థానము 'బాల' కార్యాలయం, 38, సులైవాన్ గార్డన్స్ రోడ్డు, మద్రాసు-4. వెల రు 0-8-0.

'ఆంధ్రజ్యోతి' సంచిక మా కార్యాలయమునకు చేరినది.

చక్రపాణి ముఖచిత్రంతో సర్వాంగ సుందరంగా సంచిక వెలువడింది. ఇందు ప్రఖ్యాత రచయితల రచన లనేకములున్నవి. ఇందలి కథలు, నాటికలు ఉత్తమ శ్రేణికి చెందినవే కాక మనోజ్ఞంగానున్నవి. ఈ సంచికను ఉత్తమోత్తమంగా వెలువడ చేసినందుకు సంపాదకుడు శ్రీ బి. నాగిరెడ్డిగారు అభినందనీయులు. వెల రు. 0.8.0. ప్రాప్తి స్థానము : చందమామ పబ్లికేషన్స్, మద్రాసు-26.

'రూపవాణి' సంచిక మా కార్యాలయం చేరింది. ఇందులో వ్యాసాలు, చిత్రాలు అనేకమున్నవి. సంచిక సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా నున్నది. సంపాదకుడు శ్రీ పి. సీతారామయ్యగారు. ప్రతులు దొరకుచోటు : 16 సుంకురామచెట్టి స్ట్రీటు, మద్రాసు-1. వెల రు. 1.0.0.

'సిసి'

సంపాదకీయములు

ఆంధ్రప్రాంత్యపు ప్రాజక్టులు

పూర్వవైభవాన్ని స్మరిస్తూ భావిచరిత్రను విస్మరించే ఏజాతి అభివృద్ధిలోకి రాలేదు. అట్టిదే మన ఆంధ్రజాతి.

కరువుకాటకాలతో అలమటిస్తున్నా, తిండిగింజలకొరకు దేహీ అంటూ యితర విదేశాలమీద ఆధారపడవలసిన పరిస్థితులు ఏర్పడినా ఉన్నవకాశములను ఉపయోగించుకోజాలని అసమర్థమయినదిగా మనజాతి తయారుకావడం విచారకరం.

కరువుకాటకాలు భగవత్ సృష్టియని చేతులు కట్టుకొని దిక్కులు చూస్తుంటే ఆహారసమస్యలాంటి ప్రధానసమస్యలు పరిష్కారం కాజాలవు. కృష్ణ, గోదావరిలాంటి జీవనదులు అనర్గళంగా మనదేశంలో ప్రవహిస్తున్నవి. వాని జలాలు ఏకొద్దిభాగమో మాత్రం వ్యవసాయానికుపయోగ పడుతున్నది. ఆనదుల జలాలమూలంగా సాగుకురాగల భూమి ఆంధ్రదేశంలో అనేకవేల యకరాలున్నప్పటికి ఆయవకాశాన్ని వినియోగించుకోలేకపోవడమునకు ప్రజల అసక్తి, బాధ్యతల లోపమనకతప్పదు.

ప్రాజాక్టుల నిర్మాణమును గురించి తరచుగా వింటున్నాము. ఇతర ప్రాంతములు ప్రాజక్టుల నిర్మాణంలో చూపే ఆసక్తి, చేసే ఆందోళన ఆంధ్రులలో కనుపించడంలేదు. ఇతర ప్రాంతములు ఏవిధంగానైనా తమప్రాంత్యాన్ని సస్యశ్యామలంగా చేసికోడానికి ప్రయత్నిస్తుంటే తమ అభివృద్ధిని గురించి, తమ తక్షణ సమస్యల పరిష్కారాన్ని గురించి ఆంధ్రప్రజానీకం - ప్రజాప్రతినిధులు ఆలోచించడంలేదు.

నందికొండ, పులిచింతల మొదలగు ప్రజాక్టులవలన అనేకవేల యకరాలభూమి సాగుకురాగలదనియు, ఆహార సమస్యకు శాశ్వత పరిష్కారమార్గము కాగలదను నగ్నసత్యాన్ని మద్రాసు ప్రభుత్వము కప్పిపుచ్చుతూ తమిళప్రాంత్యానికి కృష్ణానదీ జిల్లాన్ని వినియోగించుకోవడమే ప్రధానంగా నెంచి కృష్ణా, పెన్నార్ ప్రాజాక్టుకే ప్రాముఖ్యమివ్వడంలో మద్రాసు ప్రభుత్వ అధినేతల స్వార్థమున్నదనక తప్పదు. కృష్ణా - పెన్నారు ప్రాజక్టు నిర్మాణం మూలంగా యింకా కృష్ణానదీజలాలతో సాగుతుకు రావలసిన ఆంధ్రప్రాంత్యపు వేలకొలది యకరాలభూమి బీడుగా నిలబడిపోతుందన్న విషయం గమనించ తగింది. ఇది ఆంధ్రదేశానికి తీరని నష్టమంటే మాతో ఏకీభవించని వారుండరు. కాబట్టి 'తన్నుమాలిన ధర్మము మొదలుచెడ్డ బేరముకలదా' అన్నట్లు మన అవసరాలు తీరేంతవరకు యితర ప్రాంత్యాలకు కృష్ణా జలాలను తరలించుకొనిపోయే ప్రయత్నం అరికట్టవలసిందే.

ఈమధ్య మద్రాసు విద్యామంత్రి డా. యం. కృష్ణారావుగారు కృష్ణాజలాలను తమ తమిళదేశానికి తరలించుకొని పోదలచడంలేదని శ్రీ సి. రాజగోపాలాచారిగారు తనకు హామీ యిచ్చినట్లు ప్రకటించారు. కాని యిట్టిహామీలు వ్యక్తిగతంగా నుండటం కంటే ప్రజలకే బాహాటంగా యిస్తే వారే మంచిచెడ్డలను ఆలోచించవలసిన వారు.

ప్రాజక్టుల నిర్మాణం సందర్భంలో ప్రజలు ఆర్థికంగా ప్రభుత్వంతో సహకరించ వలసిన అవసరం ఎంతైనా యున్నది. ప్రభుత్వము ఉదాసీనంగానున్నా ఆందోళనచేసి ప్రాజక్టుల నిర్మాణ సందర్భంలో తమకు అన్యాయం జరుగకుండా చూచుకోవాలి. ఇది కరువుకాటకాల సమస్యల పరిష్కార మార్గములలో ప్రధానమయింది.

అనువాదసాహిత్యం

అనువాదం అనేది ఒక జాడ్యంగా రూపొందింది. కథలు, నాటికలు మాత్రముకాదు. అన్య భాషలలో ఏయేశాస్త్రాలున్నవో వానిని తెలుగులోకి తర్జుమాచేసి ప్రజల నెత్తిన రుద్దాలనే ఒక వర్గం తీవ్రంగా పనిచేస్తున్నది.

మన సంస్కృతి, శాస్త్రాలు, వాఙ్మయము, మొదలైన వానినిగురించి మనకు తెలియదు. తెలియదు కాబట్టి వానిని మనసంఘశ్రేయస్సు కుపయోగించుకోలేక పోతున్నాము. ఇది యిట్లా యుండగా విదేశాలను గురించి, సంస్కృతినిగురించి, ఆచారవ్యవహారాలను గురించి అనువదించబడే గ్రంథాలు మనశ్రేయస్సు కొరకు ఎలాగుపయోగపడుతావో అర్థముకావడములేదు.

అనువాదాలకు ప్రాకులాడే దానికి ముందు మనల్నిమనం అర్థంచేసికొని మన అభివృద్ధికిగల ఆటంకాలను గుర్తించి జాతీయపురోభివృద్ధి దృష్ట్యా ఘన కార్యాలు సాధించాలి.

గోవధనిషేధం

గోమాత హిందువులకు పూజ్యమైనదను విషయం నిర్వివాదాంశము. అందువలన గోవధను అరికట్టాలని కోరడం సహజం.

కాని మనదేశంలోనున్నది హిందూ ప్రజానీకం మాత్రంకాదు. హిందూమతస్థులు అధిక సంఖ్యాకులైనా యితరమతస్థులనేకమందియున్నారు. హిందువులకు పవిత్రముగా తోచినది యితరులకు తోచక పోవచ్చును. హిందువులకు పాపంగాతోచినది యితరులకు తోచక పోవచ్చును. కాబట్టి దేశమొత్తం మీద గోవధను నిషేధిస్తూ ప్రభుత్వము శాసనంచేయడమంటే యితరమతాలవారి ప్రాథమిక హక్కులకు భంగము కలిగించడమగుతుంది. పైగా శాంతి భద్రతలకు హానివాటిల్లవచ్చును.

ప్రస్తుతక్లిష్ట పరిస్థితులలో వివిధసమస్యల నెదుర్కొ డానికి కావలసినవి ప్రజలలో ఐకమత్యము, శాంతిభద్రతలు. ఏశాసనముచేసినా వీనిని దృష్టిలో నుంచుకొని వానికి ముప్పురాకుండా చూచుకోవాలి.

ఈ పరిస్థితులలో గోవధనిషేధానికి ఆందోళనచేస్తే దానికంటె మాంసాహార నిషేధానికి ఆందోళన చేస్తే బాగుంటుంది. మాంసాహారంకంటె శాకాహారం ఉత్తమమయినదని విదేశీయ శాస్త్రజ్ఞులు సయితం రూఢిచేసిన విషయం. మనకు ఆయురారోగ్యాల కుపకరించు ఆహారపదార్థాలు, పండ్లు, కూరగాయలు, దుంపలు, పాలుమొదలగు వానియందు లభించేటప్పుడు మాంసాహారమును నిషేధించడమువలన వచ్చేనష్టమేమియులేదు. మాంసాహారమును హిందువులు, హైందవేతరులు నిషేధించిననాడు గోవధకొరకు ప్రత్యేకంగా ఆందోళనకు అవసరముండదు. ప్రతి అహింసావాదియిందుకు ముందంజవేసి పాల్గొంటాడు.

శ్రీ నందననామ సం॥ర కార్తిక-మార్గశీర్ష మాసములు.

నెల	తేదీ	వారం	వివరములు
1952 నవంబరు నెల	16	ఆ	చతు 29.17 స్వా 36.4 రా 22.8 మాసశివరాత్రి
	17	సో	● అమావాస్య 29.49 విశా 37.50 అమా సోమవారవ్రతం
			మార్గశీర్ష మాసము
	18	మం	శుద్ధపాడ్యమి 28.57 అనూ 38.24 త్యా 3.57
	19	బు	విదియ 26.52 జ్యే 37.42 త్యా 3.53
	20	గు	తదియ 23.37 మూ 35.52 రా 3.42
	21	శు	చ 19.19 పూషా 33.1 రా 23.36 తిథిద్వయం
	22	శ	ప 14.8 ఉషా 29.21 రా 10.27
	23	ఆ	ష 8.21 శ్ర 25.8 త్యా 3.42 స్కందషష్ఠి
	24	సో	స 2.7 ఏష్యం ధ 53.35 రా 9.4
	25	మం	న 49.24 శత 16.0 రా 2.43
	26	బు	ద 43.33 పూభా 11.40 రా 6.0 త్యా 3.45
	27	గు	ఏ 38.16 ఉభా 7.47 రా 8.9 జీవవారైకాదశి
	28	శు	ద్వా 34.3 రే 4.40 త్యా 3.52 అమృతసిద్ధియోగం
	29	శ	త్ర 30.48 అశ్వ 2.29 త్యా 3.56 శనిత్రయోదశి
	30	ఆ	చతు 28.43 భ 1.23 దత్తాత్రేయజయంతి అరుణాచలక్షేత్రదీపోత్సవం
1952 డిశంబరు నెల	1	సో	○ పౌ 28.54 కృ 1.30 రా 14.24
	2	మం	బ. పాడ్యమి 28.20 రో 2.50 ది 17.28
	3	బు	విదియ 29.58 మృ 5.23 ది 27.42 బలరామజయంతి
	4	గు	తదియ 32.40 ఆర్ద్ర 9.1 త్యా 4.19
	5	శు	చ 36.17 పున 18.51 రా 25.58 త్యా 4.23
	6	శ	ప 40.35 పుష్య 18.51 త్యా 4.23
	7	ఆ	ష 45.20 ఆశ్రే 24.38 రా 29.41 త్యా 4.24
	8	సో	స 50.15 మ 30.38 రా 24.39
	9	మం	అ 55.1 పూఫ 36.34 రా 22.33 కాలభైరవాష్టమి
	10	బు	న 59.24 ఉఫ 42.13 శే 0.31
	11	గు	ద 60.10 హ 47.16 ది 4.52 త్యా 4.21
	12	శు	ద 2.50 చి 51.31 ది 8.34 త్యా 4.17
	13	శ	ఏ 5.32 స్వా 54.36 త్యా 4.13
	14	ఆ	ద్వా 7.8 విశా 56.51 త్యా 4.9
	15	సో	త్ర 7.33 అనూ 57.42 త్యా 4.4 ధనుర్మాసారంభం

Printed and Published by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd.
15, Westcott Road, Royapettah, Madras. Editor : Dr. K. N. Kesari